సాక్షి 24|7

వైఎస్ఆర్ జిల్లా

మంగళవారం 29-8-2017



రాబోయే రోజుల్లో బూత్‌కమిటీలదే కీలకపాత్ర

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

- 6లో▶

వారం క్రితం కడప నుంచి ఓ ఆర్టీసీ బస్సు విజయవాడకు బయలుదేరింది. బస్సు నగరం కూడా దాటలేదు.. అంతలోనే పెద్ద శబ్దంతో అద్దాలపై దాడి.. ఒక్కసారిగా ప్రయాణికులలో అలజడి.. కొందరు యువకులు తాగిన మత్తులో దాడి చేశారు. కానీ వాస్తవ పరిస్థితిని పరిశీలిస్తే రేస్‌లో భాగంగా బస్సు అద్దాలను పగులకొడితేనే పందెంలో గెలిచినట్లు బెట్టింగ్ జరగడం విశేషం. దానివల్ల ప్రయాణికులకు ఎంత ఇబ్బంది.. విసిరిన రాయి ప్రయాణికులలో ఎవరికైనా తగిలి ఉంటే.. వారికి ఏదైనా జరిగి ఉంటే ఎవరిది బాధ్యత. ఈ ఘటన వలన దాదాపు రెండు గంటలు ఆలస్యంగా బస్సు పోలీస్‌స్టేషన్ నుంచి బయలుదేరింది. ఇలాంటి ఘటనలు తరచూ నగరంలో చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుతం కడపలో బైక్ రేసింగ్‌ల హడావుడి ఎక్కువైంది. సెలవు రోజు వస్తే రింగ్‌రోడ్డు ఎక్కాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రాణాలతో రేస్

సాక్షి కడప :

జిల్లాకేంద్రమైన కడపలో కూడా ద్విచక్ర వాహనం నడపాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. మనం చక్కగా వెళుతున్నా అవతలి నుంచి వచ్చే వ్యక్తి ఎటు వస్తారో తెలియని పరిస్థితి. తాగి వస్తున్నాడో... లేక సాధారణంగా వస్తున్నాడో తెలిసేలోపే భూమ్ భూమ్ అంటూ భారీ స్పీడ్‌తో దగ్గర కొచ్చి కట్ కొట్టి వెళ్లిపోతున్నారు. ప్రస్తుతం కొందరు యువకులు బైక్‌లకు సైలెన్సర్లు తీసివేసి రైజింగ్ చేస్తూ తిరుగుతుండటంతో పక్కన వెళుతున్న వాహనదారులు ఉలిక్కిపడి ప్రమాదాలకు గురైన సందర్భాలు చాలా ఉన్నాయి. సీనియర్ సిటిజన్లు వణికిపోతున్నారు. అందులోనూ బైక్‌లను ఇష్టానుసారంగా అటు, ఇటు తిప్పుతూ రోడ్డుపైన ఇష్టానుసారంగా నడుపుతుండటం ఆందోళన కలిగించే పరిణామం.

పెరిగిపోయిన బైకులు

జిల్లాలో రోజురోజుకు

- మిగతా 2లో▶



జిల్లాలో మొత్తం బైకులు	4 లక్షలు
స్పోర్ట్స్ బైకులు	500
లక్షపైన ఖరీదు గల బైకులు	15 వేలు

"ఈ ఏడాది ప్రారంభం రోజు రాజంపేటలో ఫ్లైఓవర్‌పై వేగంగా వచ్చిన రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు.

జిల్లాలో ఏడాదిలోపు బైకులు నడుపుతూ ప్రమాదాలకు గురై 30మంది వరకు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా కడప చుట్టుపక్కల, రాజంపేట, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో ఈ ప్రమాదాలు ఎక్కువ జరిగాయి. వీరంతా ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్ విద్యార్థులే కావడం గమనార్హం."

రింగ్‌రోడ్డులో ఇష్టానుసారంగా బైక్ పందేలు

- ✔ ట్రాఫిక్ ఫుల్‌గా ఉన్నప్పుడే స్పీడ్ రైడ్‌లకు సాహసం
- ✔ బైకుల్లో స్పీడుగా వెళుతూ.. ఇతరులను ఢీకొడుతూ
- ✔ ఆడిగేవారు లేరని.. అడ్డూఅదుపు లేకుండా నడుపుతున్న యువకులు
- ✔ ఇటీవల ఆర్టీసీ బస్సు అద్దాల ధ్వంసానికి అదే కారణం
- ✔ పోలీసులు దృష్టిపెడితేనే వ్యవహారానికి ఫుల్‌స్టాప్

పేదల పట్టాలకు సాంకేతిక రక్ష




అక్రమాలు, ఆక్రమణలకు కలెక్టర్ చెక్

- ఇకపై ట్యాంపరింగ్ ప్రూఫ్ ఇంటి పట్టాల జారీ
- నకిలీలను క్షణాల్లో పట్టేసేలా పట్టాల తయారీ
- త్వరలో 5వేలమందికి ఈ తరహా పట్టాల జారీ

10లో▶

ఈ మరుగుదొడ్లను ఎలా ఉపయోగించుకోవాలి.?

- జిల్లా జడ్జికి లేఖ రాసినమైదుకూరు జెడ్పీహెచ్ విద్యార్థినులు
- స్పందించిన జడ్జి
- పాఠశాల హెచ్ఎంకి నోటీసులు జారీ



- 11లో▶



గండికోట అక్రమార్కులపై రికవరీ కత్తి

- బోగస్ ముంపు బాధితులు, అధికారుల నుంచి సొమ్ము రాబట్టేందుకు ఏర్పాట్లు
- అవినీతి పరులపై క్రిమినల్ కేసులు
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన జిల్లా కలెక్టర్

సాక్షి ప్రతినిధి, కడప:

గండికోట రిజర్వాయర్ ముంపు పరిహారం పంపిణీలో అవినీతికి పాల్పడిన వారి నుంచి సొమ్ములు కక్కించడానికి కలెక్టర్ డాక్టర్. బాబూరావునాయుడు రంగం సిద్ధం చేశారు. అక్రమాల్లో పాలు పంచుకున్న రెవెన్యూ అధికారులు, బోగస్ లబ్ధిదారుల నుంచి సుమారు రూ.75 కోట్లు రికవరీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు రెండురోజుల కిందట పూర్తి వివరాలతో కూడిన నివేదికను ఆయన ప్రభుత్వానికి పంపారు. గండికోట రిజర్వాయర్ ముంపు బాధితుల కోసం ప్రభుత్వం రూ.479.35 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ సొమ్ము దిగమింగడానికి అధికారులు సామాజిక సర్వేలో లేని వారిని కూడా లబ్ధిదారులుగా చేర్చారు. 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలకు తప్పుడు స్కూల్ సర్టిఫికెట్లు పుట్టించి నిధులు భోంచేశారు. వన్‌టైం సెటిల్‌మెంట్ తీసుకున్న వారికి రూ.6.75 లక్షలు, పునరావాస ప్యాకేజీ తీసుకున్న ముంపు బాధితులకు రూ.3.75లక్షలు పరిహారం అందించే ప్రక్రియలో అంతులేని అక్రమాలు జరిగాయి. ఈ వ్యవహారం గురించి మీడియాలో పతాక శీర్షికన కథనాలు ప్రచురితం కావడం, నిజమైన బాధితులు న్యాయం కోసం తనను సంప్రదించడంతో కలెక్టర్ డాక్టర్ బాబూరావునాయుడు

- మిగతా 2లో▶

ఉపాధి నిధులు నీటి పాలు! - 2

తెలుగు వెలుగేదీ..? - 8, 9

ప్రాణాలతో రేస్

▶ మొదటిపేజీ తరువాయి

బైకులు కొనుగోలు చేసేవారి సంఖ్య పెరిగిపోయింది. అది ఎంత అంటే సరాసరిన ప్రతి ఇంటికి ఒకటి నుంచి రెండు బైకులు ఉన్నాయి. చిన్నపిల్లల మొదలుకొని విద్యార్థులు, యువకులు వరకు స్పీడ్ పెంచి నడుపుతున్నారు. ప్రత్యేకంగా పోలీసులు స్పీడ్ లిమిట్ లాంటివి పెట్టకపోవడంతో కొంత ట్రాఫిక్ కూడళ్ల వద్ద తప్ప... మరెక్కడా నిదానం అనేదే కనిపించడం లేదు. వీటికి తోడు రేసింగ్ బైక్‌లు, హైస్పీడ్ బైక్‌ల హవా పెరిగిపోయింది. ఖరీదైన బైక్‌లపై యువత చిన్నచిన్న సందుల్లో సైతం హడావుడి చేస్తున్నారు.

యథేచ్ఛగా బైక్ రేస్‌లు

కొత్త, కొత్త రకాల బైక్‌లు మార్కెట్‌లోకి రావడం.. వాటిని కొనుగోలు చేసి దూసుకెళ్లడం క్రేజ్‌గా మారింది. కడపలో సువిశాలమైన రోడ్లపై తరచూ బైక్ రేస్‌లు జరుగుతున్నాయి. ట్రాఫిక్ విపరీతంగా ఉన్న సమయంలోనే జరుగుతుండటం.. స్థానికులను కలవరపెడుతోంది. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న సమయంలోనైతే ఒక రేటు.. తక్కువగా ఉన్న సమయంలోనైతే మరొక రేటు నిర్ణయించి రేస్‌లు జరుపుతున్నట్లు సమాచారం. రింగ్‌రోడ్ చుట్టూ కూడా సాయంత్రం వేళ బైక్‌లతో సవారీ చేస్తున్నారు. ఓవర్ స్పీడ్‌తో వెళుతూ రింగ్‌రోడ్‌పై పలు కళాశాలల విద్యార్థులు హల్‌చల్ చేస్తున్నారు.

పెరుగుతున్న ప్రమాదాలు..

కడపతోపాటు జిల్లాలో ద్విచక్ర వాహన ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ప్రత్యేకంగా మద్యం సేవించి నడపడం.. రేస్‌ల్లో స్పీడ్‌గా వెళ్లడం వంటి కారణంగా ప్రమాదాలు ఎక్కువయ్యాయి.



జీవితమనే రేస్‌లో గెలవండి

యువత బైక్ రేసింగ్‌ల్లాంటివి ఆటలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు. అలాంటి పిచ్చి ఆటలతో ముందుకు వెళితే చర్యలు తప్పవు. అందులోనూ లీగల్ యాక్షన్ కఠినంగా తీసుకుంటాం. మళ్లీ, మళ్లీ వాటి జోలికి వెళ్లే పరిస్థితి ఉండదు. ఒక్కసారి కఠినమైన కేసు పెడితే మళ్లీ తిరిగి చూసినా ఏమి ఉండదు. కచ్చితంగా పేరెంట్స్ కూడా పిల్లలపట్ల బాధ్యత తీసుకోండి. రేస్‌ల నియంత్రణకు ఇప్పటికే చర్యలకు ఉపక్రమించాం. **ఎస్పీ అట్టాడ బాబుజీ**



కడప: ట్రాఫిక్‌లో దూసుకు పోతున్న యువకులు



ముఖ్యంగా రేస్‌లతో యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా యువత మేలుకొని బైక్ రేసింగ్‌లకు దూరంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లలు కోరిన బైక్‌లను కొని తెచ్చి ఇస్తున్న తల్లిదండ్రులు.. వారు ఎక్కడ తిరుగుతున్నారు.. ఎలా వెళుతున్నారు.. అనే విషయాన్ని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బైక్ రేసింగ్ కరెక్ట్ కాదు :



బైక్‌లు పోటీలు పెట్టుకొని రైడ్ చేయడం సరైంది కాదు. కేసులతోపాటు అనవసరంగా కిందపడితే ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుంది. యుక్త వయస్సులో అందరికంటే ముందు వెళ్లాలన్న భావన వారిని అలా నడిపిస్తుంది. అలాగే మత్తులో కూడా ఎంత స్పీడ్‌గా వెళుతున్న విషయం అర్థంకాక వెళతారు. మరికొంతమంది హైపోమానియా, మానియా, హైపర్ అబ్జెక్టివ్ డిజార్డర్స్, పర్సనాలిటీ డిజార్డర్స్ అనే మానసిక జబ్బులు ఉంటాయి. తద్వారా కూడా ఎప్పుడు స్పీడ్‌గా వెళుతుంటారు. ఇటీవల కూడా చాలామంది యువత స్పీడ్‌గా వెళుతుంటే ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇచ్చాం. అలాగే అమ్మాయిలు వెళుతున్న బస్సును క్రాస్ చేయడానికి కూడా బెట్టింగ్‌లు పెడుతుంటారు. తద్వారా గతంలో ఒకే ప్రమాదంలో నలుగురు చనిపోయారు. ఇలా రైడింగ్ చేయడం తప్పు. ఇప్పటికైనా తెలుసుకొని యువత మెలగాలి.

– వెంకట్రామయుడు(మానసిక వైద్యుడు), రిమ్స్, కడప

తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి:



తమ పిల్లలు కళాశాలకు వెళ్లుతున్నారా లేక మరేమైనా చేస్తున్నారా అనే విషయంలో తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి. ఇంటర్ విద్యార్థులకు కూడా కొందరు బైక్‌లు కొనిస్తున్నారు. వారికి అవగాహన లేక ఇష్టమొచ్చినట్లు రోడ్లపై బైక్‌లు నడపడం ప్రమాదాలకు గురికావడం వంటివి జరుగుతున్నాయి. తల్లిదండ్రులకు కడుపుకోత మిగలటమే కాకుండా అమాయకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అందువలన తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి.

– డాక్టర్. రామాంజులరెడ్డి, అధ్యాపకుడు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల.

గండికోట అక్రమార్కులపై
రికవరీ కత్తి

▶ మొదటిపేజీ తరువాయి

జేసీ–2 శివారెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందాలను నియమించి లోతుగా విచారణ జరిపించారు.

వెలుగుచూస్తున్న అక్రమాలు

సామాజిక సర్వే, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ జాబితాలనే అధికారులు మార్చేసి తమకు కావాల్సిన వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చి ముంపు సొమ్ము దిగమింగినట్లు విచారణలో తేలింది. ముంపు గ్రామాలతో సంబంధం లేని వారికి కూడా రూ.6.75లక్షల చొప్పున చెక్కులు మంజూరు చేసి బ్యాంకుల నుంచి సొమ్ములు తీసుకున్నట్లు గుర్తించారు. అమెరికాలో ఉంటున్న ఇద్దరు వ్యక్తుల పేర్లతో ముంపు చెక్కులు తయారు చేసి తమ బినామీల ద్వారా వారి సంతకాలు చేయించి చెక్కులు సొమ్ము చేసుకున్నట్లు ఆధారాలతో సహా తేల్చారు. జిల్లాలోని అట్లూరు, సింహాద్రిపురం, పోరుమామిళ్ల, జమ్మలమడుగు, రాజంపేట మండలాలకు చెందిన వారు ముంపు బాధితుల జాబితాలో పరిహారం పొందినట్లు గుర్తించారు. ఈ మొత్తం అక్రమాలకు అప్పట్లో ఆర్డీఓగా పనిచేసిన వినాయకం సూత్రధారికాగా, కొందరు తహసీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు, ప్రైవేట్ పాఠశాలల యజమానులు పాత్రధారులుగా వ్యవహరించినట్లు ఆధారాలు లభించాయి. వీటన్నింటి ఆధారంగా లోతుగా తయారుచేసిన నివేదికను కలెక్టర్ రెండు రోజుల కిందట ప్రభుత్వానికి పంపారు. గండికోట ముంపువాసుల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటిదాకా జరిగిన వ్యవహారాలకు సంబంధించి కూడా పాత రికార్డులు పంపాలని ప్రభుత్వం కలెక్టర్‌ను కోరింది.

రికవరీ కత్తి

ముంపు నిధులు భోంచేసిన అక్రమార్కుల మెడ మీద రికవరీ కత్తి విసరడానికి రంగం సిద్ధమైంది. డబ్బులు డ్రా చేసుకున్న బోగస్ ముంపువాసుల చిరునామాలు సేకరించిన అధికారులు త్వరలో వీరికి నోటీసులు ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేయబోతున్నారు. స్వాహా చేసిన సొమ్ము తిరిగి చెల్లించాలని ఇప్పటికే వీరికి సమాచారం పంపారు. ఈ అక్రమాల్లో భాగస్వాములైన అధికారులు, ఉద్యోగులపై వేటు వేసి వారి మీద కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసి సొమ్ము రాబట్టేందుకు ప్రత్యేకంగా కొందరు అధికారులను నియమించబోతున్నారు.

ఉపాధి నిధులు నీటి పాలు!

- రూ.34లక్షలు ప్రజాధనం దుర్వినియోగం
- కాస్త వర్షానికి కోతకు గురైన వంతెన అడుగుబాగం
- వంతెన పనుల సమయంలో నాణ్యత పాటించలేదని కథనం ప్రచురించిన 'సాక్షి'





మాండవ్యనదిపై నిర్మించిన వంతెన కోతకు గురైన దృశ్యం

రాయచోటి రూరల్ : ఉపాధి నిధులను ఇష్టానుసారం భోంచేశారని, తూతూ మంత్రంగా పనులు చేశారనడానికి ఇదో ఉదాహరణ. చిన్నమండెం మండలపరిధిలోని దేవగుడిపల్లె పంచాయతీలో రూ.34లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో చేసిన పనులు కాస్త వర్షానికే దెబ్బతిన్నాయి. వంతెన అడుగుభాగం కోతకు గురైంది. రాయచోటి–మదనపల్లె రోడ్డుమార్గం నుంచి జల్లా వాండ్లపల్లె మీదుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు రూ.34లక్షలు ఖర్చుచేసి, పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణలో కిలోమీటరు దూరం మట్టి రోడ్డుతో పాటు, మాండవ్య నది మీద వంతెన నిర్మించారు. అయితే ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షానికే మట్టిరోడ్డు కోతకు గురైంది. దీంతో పాటు అత్యధిక శాతం నిధులు ఉపయోగించిన వంతెనకు పెద్ద సైజు పైపులు అమర్చినా, వంతెన అడుగుభాగంలో కాంక్రీట్ పనుల్లో నాణ్యత లేకపోవడంతో వర్షపు నీటి ఉధృతికి అంతా దెబ్బతింది. 3 నెలల క్రితం చేసిన పనులు అప్పుడే కోతకు గురవడం విశేషం. రూ.లక్షల నిధులు నిరుపయోగం అయినట్లు స్థానికులు విమర్శిస్తున్నారు. కాంక్రీట్ పనులతో పాటు ఇతర పనుల్లో నాణ్యత కరువై, ఎక్కడికక్కడ కోతకు గురైంది. ఇలా అయితే కనీసం ఏడాది కూడా ఈ వంతెన అలా ఉండే అవకాశం లేదంటున్నారు. ప్రజాధనం పూర్తిగా దుర్వినియోగం అయినట్టేనని స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనులు చేసే సమయంలో కూడా వంతెన పనుల నాణ్యతపై అక్టోబర్ 25వ తేదీన సాక్షి కథనం ప్రచురించినా, అటు అధికారులు కానీ, ఇటు కాంట్రాక్టర్లు కానీ పట్టించుకోలేదు. ఎటువంటి నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడంతోనే ఈ విధంగా కోతకు గురై, వంతెన కిందగా వర్షపు నీరు రావడం కనిపిస్తోంది. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఏఈ బ్రహ్మానందరెడ్డిని వివరణ అడగ్గా... అలా ఏమీ లేదని, పనులు బాగానే చేశామన్నారు. ఏమైనా పొరపాట్లు ఉంటే మళ్లీ చేయిస్తామన్నారు.



వంతెన కిందుగా నీరు వచ్చిన దృశ్యం



నిధులు కాంట్రాక్టర్ల పాలు

గత ఏడాది అక్టోబర్ 25వ తేదిన సాక్షిలో ప్రచురితమైన కథనం

అధ్వానం.. అస్తవ్యస్తం

- హైవే పనుల్లో అధికారుల అలసత్వం
- నిద్రావస్థలో ఎన్‌హెచ్ఏఐ అధికారులు
- ప్రయాణికుల ప్రాణాలు తీస్తున్న రోడ్డు ప్రమాదాలు



అసంపూర్తిగా ఉన్న పెన్నావంతెన పనులు



వంతెన కోసం రెండేళ్లుగా రోడ్డు పక్కనే ఉన్న వంతెన బీమ్‌లు

చెన్నూరు : హైవే రోడ్డు పనులు నత్తనడకన సాగుతూ అస్తవ్యస్తంగా మారాయి. ఒప్పందం ప్రకారం 2014 నాటికే హైవే పనులు పూర్తిచేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌ది. ఆమేరకు పనులు చేయించాల్సిన ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందించడం లేదు. వీరిద్దరి అలసత్వం, బాధ్యతారాహిత్యం వల్ల ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. రోజూ లక్షలాది రూపాయలు టోల్‌ఫీజుల పేరుతో వాహనదారుల వద్ద వసూలు చేస్తున్నా వారి రక్షణ గురించి పట్టించుకోవడం లేదు. ఇటు టోల్ నిర్వాహకులు గాని అటు అధికారులు ఎలాంటి చొరవ చూపడం లేదు. నిర్మాణ పనులకు, టోల్ ఫీజులు వసూలు చేసే తమకు ఎలాంటి సంబంధం లేదంటారు టోల్‌ప్లాజా నిర్వాహకులు. కాంట్రాక్ట్ పనులు దక్కించుకొన్న కేఎంసీ సంస్థ పట్టించుకోలేదు. ఎన్‌హెచ్ఏఐ అధికారులు గాఢనిద్రలో జోగుతుండటంతో ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కాంట్రాక్టర్ ఈ ఏడాది వచ్చే ఏడాదంటూ గడువు పెంచాలని కోరుతున్నారే తప్ప పనుల్లో ఎలాంటి పురోగతి లేదు. అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గడువు పెంచుకుంటూ పోతూ..

కర్నూలు – చిత్తూరు 18వ నెంబర్ జాతీయ రహదారిని 40వ నెంబర్ జాతీయ రహదారిగా మార్చుతూ ప్రభుత్వం 2009లో ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు నాలుగు లేన్ల రోడ్డుగా విస్తరణ పనులు చేపట్టాలని 2010 నుంచి 2014 నాటికి పూర్తి చేయాలని టెండర్లు పిలిచింది. ఈ పనులను కేఎంసీ సంస్థ దక్కించుకొంది. భూసేకరణ అడ్డంకిగా పేర్కొంటూ మొదటి నుంచి నత్తనడకనే పనులు సాగిస్తూ ప్రజలకు, ప్రయాణికులకు నరకాన్ని చూపిస్తోంది. చెన్నూరు వంతెన వద్ద పనులు పూర్తిగా నిలిచిపోయాయి. నిధుల లభ్యత సమస్య, వాతావరణం అనుకూలించలేదని, ప్రతి ఏడూ గడువు కోరుతూ వచ్చిన కాంట్రాక్ట్ సంస్థ మరికొంత కాలం గడువు ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని కోరింది. ప్రభుత్వం అందుకు షరతులతో కూడిన గడువిచ్చినట్లు సమాచారం. అయినా పనుల్లో పురోగతిలేదు. సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయించాల్సిన ఎన్‌హెచ్ఏఐ అధికారులు నిద్రావస్థలో జోగుతున్నారు. 2016 జనవరి నెల నుంచి టోల్‌ఫీజుల పేరుతో ముక్కుపిండి వసూలు చేస్తున్న ఆర్ఈ పీఎల్ సంస్థ రోడ్డు నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపణలున్నాయి. ప్రయాణికుల సమస్యలను నిర్మాణ సంస్థ దృష్టికి తీసుకెళ్లి చేయించాల్సిన బాధ్యతను వారు మరిచారు. వీరందరి నిర్లక్ష్యం వెరసి సరైన భద్రతా ప్రమాణాలు లేక అసంపూర్తి పనుల వల్ల ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. గ్రామాల్లోకి వెళ్లేందుకు దారిలేక.. ఉన్న సీసీ రోడ్లు విరిగిపోతూ, ఎగుడు దిగుడుగా మారి మురుగునీరు ఇళ్లలోకి వచ్చి స్థానికులు నిత్యం నరకాన్ని చూస్తున్నారు. రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల మండల పరిధిలో ఇప్పటి వరకు 82 మంది మృతి చెందగా 291 మంది క్షతగాత్రులయ్యారు.

ప్రాణాలు పోగొట్టుకొంటున్నారు



రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రజలు నిత్యం ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకొంటున్నారు. క్షతగాత్రులై జీవచ్ఛవాల్లా మారారు. వంతెన పనులు రెండేళ్లుగా పూర్తిగా నిలిచిపోయాయి. ఇటీవల ప్రారంభించినా నత్తనడకన సాగుతున్నాయి. చెన్నూరు కొత్తరోడ్డు వద్ద ప్రయాణికులు బస్సులు ఎక్కాలన్నా చాల కష్టంగా మారింది. అప్రోచ్ రోడ్డు వేయకపోవడంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే పనులు జరగడం లేదు.

– చిన్నయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, కొత్తగాంధినగర్, చెన్నూరు

పేదలు ఇళ్లలో ఉండలేకున్నారు.



రోడ్డు పనులు నిలిచిపోవడం. ఉన్న కాల్వలు పూడిపోవడం వల్ల వానొచ్చిందంటే పేదల కాలనీల్లోని ఇళ్లలోకి నీళ్లు వస్తాయి. రోడ్డు పనులు చేపట్టినప్పటి నుంచి వాన నీళ్లు పోవడం లేదు. ఇళ్లలోకి నీరు రావడంతో కొత్తగాంధీనగర్, బెస్తకాలనీ, లక్ష్మినగర్ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.

– బాలకుమార్, సరస్వతీనగర్, చెన్నూరు

హాల్ టికెట్‌లు ఇవ్వలేదని ' పోలీసులకు ఫిర్యాదు



మీడియాతో మాట్లాడుతున్న విద్యార్థులు

రైల్వేకోడూరు : దూర విద్య కోర్సు చేస్తున్న తమకు పరీక్ష రాసేందుకు హాల్ టికెట్లు ఇవ్వలేదని కొందరు విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసు స్టేషన్ వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ రైల్వేకోడూరు పట్టణంలోని దూర విద్య కేంద్రం ద్వారా డిగ్రీ, పీజీ పరీక్షలు రాసేందుకు రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లామన్నారు. అక్కడ కొందరికి మాత్రమే హాల్ టికెట్‌లు ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వలేదన్నారు. దీంతో తాము పరీక్ష రాయలేకపోయామన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు కృష్ణ చైతన్య, రాజశేఖర్‌ల ద్వారా పోలీసులను ఆశ్రయించామన్నారు. ఈ విషయమై సీఐ సాయినాథ్ మాట్లాడుతూ సంబంధిత శాఖ ఉన్నతస్థాయి అధికారులు చెబితే దానికనుగుణంగా కేసు నమోదు చేస్తామన్నారు. విద్యా కేంద్రం కోఆర్డినేటర్ కిషోర్‌ను వివరణ కోరగా పరీక్ష ఫీజు చెల్లించిన వారికి హాల్ టికెట్లు ఇచ్చామని, 18 మంది ఫీజు చెల్లించకపోవడంతో హాల్‌టికెట్లు ఇవ్వలేకపోయామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాన్స్‌కో లైన్‌మన్ మృతి

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఐచర్ వ్యాన్





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లైన్‌మెన్, రామారావు (ఫైల్ ఫొటో)

లింగాల : లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని భారతి పాలిమర్స్ ఫ్యాక్టరీ సమీపంలో పులివెందుల – పార్నపల్లె ప్రధాన రహదారిపై సోమవారం ఐచర్ వ్యాన్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో చిన్నకుడాల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న బండి రామారావు (56) మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే సీఐ రామకృష్ణుడు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామారావు సోమవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో పులివెందుల నుంచి చిన్నకుడాల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు వెళుతుండగా.. అదే సమయంలో తాడిమర్రి మండలం కునికుంట్ల గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి అనే వ్యక్తికి చెందిన ఐచర్ వ్యాన్ చీనీ కాయల కోసం పులివెందులవైపు బయలుదేరింది. భారతి పాలిమర్స్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి ఐచర్ వాహనం అతివేగంగా వచ్చి ఢీకొంది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య నాగేశ్వరి, కిరణ్‌కుమార్, విక్రమ్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ట్రాన్స్‌కో సిబ్బంది దిగ్భ్రాంతి..

లైన్‌మెన్ రామారావు ఆకస్మిక మృతితో ట్రాన్స్‌కో సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎక్కువ కాలం లింగాల మండలంలో పనిచేసి రైతులు, ప్రజల మన్ననలను పొందారని ట్రాన్స్‌కో డీఈ నాగరాజు అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఏడీ రఘు, లింగాల ఏఈ జగదీశ్వరరెడ్డి, పులివెందుల పరిధిలోని విద్యుత్ లైన్‌మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది మండలంలోని రైతులు, ప్రజలు భారీగా తరలి వచ్చారు.

ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని అదృశ్యం

వేంపల్లె : వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని అదృశ్యమైంది. ఆదివారం సాయంత్రం నుంచి క్యాంపస్‌లో కనిపించకుండా పోయిందని పరిపాలనాధికారి అమరేంద్ర కుమార్ పండ్ర ఆర్‌కె వ్యాలీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గాలించి ఆచూకీ తెలపాలని పోలీసులను కోరినట్లు తెలిసింది. కాగా ఆ విద్యార్థిని రాయచోటి ప్రాంతానికి చెందిన విద్యార్థిని అని తెలిసింది.

తండ్రి మందలించాడని ఆత్మహత్య



ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న మోహన్

పులివెందుల రూరల్ : పట్టణంలోని వైఎస్ జయమ్మకాలనీలో తండ్రి మందలించాడన్న కారణంతో చిన్నకొట్ల మోహన్(28) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గోపీనాథరెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు ఆదివారం రాత్రి చిన్నకొట్ల మోహన్ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య లక్ష్మిదేవిని కొట్టాడు. దీంతో మోహన్ తండ్రి గంగులయ్య వద్దకు భార్య లక్ష్మిదేవి వచ్చి పరిస్థితిని వివరించింది. దీంతో ఆయన కొడుకు మోహన్‌ను మందలించాడు. మందలించాడనే కారణంతో అతను ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ తెలిపారు. మృతునికి మూడేళ్ల వయస్సు ఉన్న ఇద్దరు కవల కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సమాచారం అందిస్తే రూ.25వేలు పారితోషికం



మాట్లాడుతున్న సీఐ హనుమంతునాయక్

దువ్వూరు : దువ్వూరు మండల పరిధిలో గత ఏడాది, ఈ ఏడాదిలో జరిగిన గుర్తు తెలియని వ్యక్తుల హత్యలకు సంబంధించిన సమాచారం తెలిపిన వారికి రూ.25వేలు పారితోషికం ఇస్తామని మైదుకూరు రూరల్ సీఐ హనుమంతునాయక్ తెలిపారు. సోమవారం ఆయన దువ్వూరు పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2017 ఏప్రిల్ 24న ఐ.బయనపల్లె జోగులవంక బ్రిడ్జి కింద ఓ వ్యక్తి, ఖాజీపేట మండలం దుంపలగట్టు బ్రిడ్జి కింద 2016 జూన్ 29న మరో వ్యక్తి, చెన్నూరు మండలం ఆంజనేయపురం వద్ద 2016 నవంబర్ 17న ఇంకో వ్యక్తి హత్యకు గురయ్యారన్నారు. ఈ హత్యలకు సంబంధించిన సమాచారాన్ని అందించిన వ్యక్తులకు రూ.25వేలు నగదు పారితోషికం అందిస్తామని ఆయన చెప్పారు. వివరాలు అందించిన వారి సమాచారం అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమాచారం తెలిసిన వ్యక్తులు సెల్ నంబర్ 9440796956, 9440796957లకు తెలపాలని కోరారు.

పాలూరులో ఇరువర్గాల ఘర్షణ

– 22 మందిపై కేసు నమోదు

తొండూరు: మండలంలోని పాలూరు గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఇరువర్గాలు ఘర్షణ పడినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం వినాయక విగ్రహం ఊరేగింపులో ఇరువర్గాలు ఘర్షణ దిగారన్నారు. ఈ సంఘటనకు సంబంధించి టీడీపీకి చెందిన 11 మంది, వైఎస్సార్‌సీపీకి చెందిన మరో 11 మందిపై కేసు నమోదు చేసినట్లు అయన పేర్కొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు





తీవ్రంగా గాయపడిన సతీష్, రవీంద్ర

పుల్లంపేట: పుల్లంపేట సమీపంలోని గ్యాస్ గోడౌన్ వద్ద సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో సతీష్, రవీంద్ర అనే వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. రాయచోటి ప్రాంతానికి చెందిన సతీష్, రవీంద్రలు పార్సిల్ సర్వీసులను ప్రజలకు అందిస్తూ జీవనం సాగించేవారు. యధావిధిగా ఆదివారం సాయంత్రం రాజంపేట తదితర ప్రాంతాల్లో సరుకులు ఇచ్చి కోడూరు వైపు వెళుతుండగా సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని గాయపడిన వారిని మెరుగైన చికిత్సకోసం రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

విద్యాలయాల్లో స్వచ్ఛ ఉత్సవాలు

- సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు కార్యక్రమాలు
- పచ్చదనం పెంపునకు మొక్కల నాటడం.. పెంచడం
- వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు పోటీలు



మొక్కలు నాటుతున్న విద్యార్థులు (ఫైల్)

బద్వేలు: ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ ఉద్యమానికి విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలతో దేశవ్యాప్తంగా స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇందులో భాగంగా విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో సెప్టెంబరు ఒకటి నుంచి 15 వ తేది వరకు స్వచ్ఛ ఉత్సవాలను చేపట్టనున్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర పరిశోధన శిక్షణా సంస్థ (ఎన్‌సీఈఆర్‌టీ) అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

అన్ని పాఠశాలల్లో చేపట్టాల్సిందే :

జిల్లాలోని అన్ని ప్రభుత్వ యజమాన్య పాఠశాలల్లో స్వచ్ఛ ఉత్సవాలు నిర్వహించేలా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించిన వీడియోలు, ప్రతిజ్ఞ, పాటలు, పాఠశాలల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాలు అన్ని పాఠశాలలకు అందిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా వనమహోత్సవం, పరిశుభ్రత, దాతల సహకారంతో నీటి సదుపాయం కల్పించేలా సిబ్బంది కార్యక్రమాలు చేపడతారని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.

కార్యక్రమాల వివరాలు ఇవే:

1వ తేదీ: స్వచ్ఛ విద్యాలయంపై మండలస్థాయిలో జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్ఎంలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో అవగాహన సదస్సు నిర్వహించాలి.

4వతేదీ: పాఠశాల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్‌ఎంసీ చైర్మన్, సభ్యులతో ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ, మహిళాసభ్యులతో అవగాహన సదస్సు, ర్యాలీ చేపట్టాలి.

5వ తేదీ: వన మహోత్సవ నిర్వాహణ–మొక్కలు నాటడం చేయాలి.

6వ తేదీ: పాఠశాలల్లో పనికిరాని పుస్తకాలు, కార్యాలయ రికార్డులు , ఫర్నీచర్, ఉపయోగపడని పరికరాలను తొలగించి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం

7వ తేదీ: పాఠశాల, తరగతి గదులను అలంకరించడం, పాఠశాల రికార్డులు, విద్యార్థుల పుస్తకాలకు అట్టలు వేసే కార్యక్రమం.

8వ తేదీ: పాఠశాల స్థాయిలో పిల్లలకు స్వచ్ఛ విద్యాలయం పై వ్యాసరచన, ఆటల పోటీలు నిరంవహించి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం.

11వ తేదీ: పాఠశాల స్థాయిలో విజేతలకు కాంప్లెక్స్ స్థాయిలో పోటీల నిర్వహణ.

12 వ తేదీ: విద్యాలయ ప్రాంగణంలో ఉన్న టాయిలెట్స్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చుకోవడం.

13వ తేదీ: కాంప్లెక్స్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో పోటీలు.

14వ తేదీ: విద్యాలయంలో స్వచ్ఛత కోసం జరిగిన కార్యక్రమాలతో ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేయడం.

15వ తేదీ: మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో పోటీల నిర్వహణ, బహుమతులు అందజేయడం.

నేడు సూపర్ న్యూమరీ ద్వారా మిగిలిన సీట్లకు కౌన్సెలింగ్

వేంపల్లె : ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలకు సంబంధించి సూపర్ న్యూమరీ ద్వారా మిగిలిన సీట్లకు కౌన్సెలింగ్ మంగళవారం నిర్వహించనున్నట్లు డైరెక్టర్లు భగవన్నారాయణ, బసవరావులు తెలిపారు. ఈనెల 23వ తేదీన సూపర్ న్యూమరీ కింద 656మంది విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అందులో 585మంది అడ్మిషన్లు పొందగా.. 71సీట్లకు సంబంధించి విద్యార్థులు అడ్మిషన్లు పొందలేదు. ఈ సీట్లకు సంబంధించి మంగళవారం ఉదయం 6గంటలకే కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీలో ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డి సర్కిల్ : కడప నగరం శివార్లలోని ఆర్టీసీ వర్క్‌షాప్ వద్ద గల సిండ్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ (30 రోజులు), కంప్యూటర్ డీటీపీ (45 రోజులు)కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సిండ్ ఆర్‌సేటీ సంచాలకులు లీలాప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. 18–45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువత ఇందుకు అర్హులన్నారు. సెప్టెంబరు 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు 94409 05478, 08562–200193 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ గురుకుల బాలికల ఐటీఐలో 30వ తేదీ జాబ్‌మేళా

కడప ఎడ్యుకేషన్ :

కడప నగర శివార్లలోని ప్రభుత్వ గురుకుల బాలికల ఐటీఐలో ఈనెల 30వ తేదీన తడకు చెందిన శ్రీసిటీ వారు సెల్‌ఫోన్ అసెంబుల్ మూనిట్ నందు పనిచేయుటకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. ఇందులో బాలికలు మాత్రమే పాల్గొనాలని వారికి 18 సంవత్సరాలు నిండి ఉండాలని సూచించారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనే బాలికలు ఐటీఐ లేదా ఇంటర్ సర్టిఫికెట్లను కలిగి ఉండాలని తెలిపారు.

ఇందులో ఎంపికైన వారికి నెలకు రూ. 7,500 జీతం ఉంటుందన్నారు. ఉచిత వసతిని ఉంటుందని తెలిపారు. జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు 3 ఫోటోలు, ఆధార్‌కార్డు, ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు సెట్లు జిరాక్సు తీసుకుని రావాలన్నారు. వివరాలకు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పుల్లారెడ్డి 8886990597కి ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు: ఉచిత గదులు– ఖాళీ లేవు.

రూ.50 గదులు – ఖాళీ లేవు.

రూ.100 గదులు – ఖాళీ లేవు.

రూ.500 గదులు – ఖాళీ లేవు.

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు.

వసంతోత్సవం – ఖాళీ లేవు.

ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు.

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

జిల్లా నలుమూలల నుంచి బస్సులు

కడప ఎడ్యుకేషన్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను పునురుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 తేదీన విజయవాడలో తలపెట్టిన మిలియన్‌మార్చును విజయవంతం చేయాలని ఏపీసీపీఎస్‌సీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్‌బాషా, అసోసియేట్ అధ్యక్షులు రజనీకాంత్‌లు తెలిపారు. సెప్టెంబర్1 వతేదీ నిర్వహించే మిలియన్ మార్చుకు బయలుదేరే వారికోసం జిల్లా నలుమూలల నుంచి బస్సులు బయలుదేరుతాయని బస్సు టిక్కెట్ల కోసం కడపలో 8309421665 నెంబర్‌ను, బద్వేల్‌లో 9492411071ను, రాయచోటిలో 9963058489, 7702619868ను, పులివెందుల 8978011171ను జమ్మలమడుగు, ప్రొద్దుటూర్‌కు 8555062116 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

వైఎస్‌ఆర్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

31.2°/25.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు




మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2




స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్



పాత్రికేయులపై దాడి అమానుషం

కడప కార్పొరేషన్ : ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన పాత్రికేయులపై దాడి చేయడం అమానుషమని జాప్ రాష్ట్ర నాయకులు, పాత్రికేయుల వేతన కమిటీ సభ్యుడు సి. రాజారెడ్డి అన్నారు. చెన్నూరులో రాత్రివేళ సాక్షి, ఈనాడు రిపోర్టర్లపై దాడిచేయడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వారు, అందుకు ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజావినతులు స్వీకరించిన కలెక్టర్



కడప సెవెన్‌రోడ్స్ : కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో కలెక్టర్ బాబూరావునాయుడు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జనం తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణం, ఇళ్ల స్థలాలు, మునక ప్రాంత పరిహారం, భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు, పెన్షన్లు, రేషన్‌కార్డులు తదితర సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. కలెక్టర్ వీటిని పరిశీలించి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రెండో జేసీ శివారెడ్డి, స్పెషల్ కలెక్టర్ నాగేశ్వరరావు, డీఆర్వో నరసింహారావు, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మోసపూరిత బాబాలకు కోర్టు తీర్పు చెంపపెట్టు

వైవీయూ : గుర్మీత్ రహీం సింగ్ బాబాకు కోర్టు జైలుశిక్ష విధించడం ద్వారా సమాజంలో మోసాలకు పాల్పడే బాబాలకు ఈ తీర్పు చెంపపెట్టని జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షుడు ఎం. వివేకానందరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుర్మీత్ లాంటి వ్యక్తులు తాము ఏమి చేసినా చెల్లుతుందనుకునే వారికి ఈ తీర్పు మంచి గుణపాఠం అన్నారు. తప్పు చేసిన వారు ఎప్పటికైనా తప్పించుకోలేరని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్ :

జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ విద్యార్థుల సమస్యలు అధికంగా ఉన్నాయని, అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాల్లో విద్యార్థులు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల జ్వరం, జలుబులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం తరపున ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని బద్వేల్, పొద్దుటూరు ప్రాంతాలలోని విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు అందలేదన్నారు. అద్దె భవనాల్లో కొనసాగే వసతి గృహాలకు నూతన భవనాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి సమస్యలను వివరిస్తున్న దృశ్యం

ఆర్‌ఎస్‌ఎఫ్ నిరసన దీక్ష భగ్నం



వీసీతో మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎఫ్ నాయకులు

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఆర్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షను పోలీసులు భగ్నం చేశారు. విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల అఫిలియేషన్ ప్రక్రియలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై చర్యలు కోరుతూ నిరసన దీక్ష ప్రారంభించేందుకు విద్యార్థి నాయకులు సన్నాహమవుతున్న సమయంలో పోలీసులు రంగప్రవేశం చేసి, పోలీసు యాక్ట్ అమలులో ఉందని.. ఎటువంటి నిరసన దీక్షలు చేయకూడదంటూ భగ్నం చేశారు. ఈ సందర్భంగా నిరసన దీక్షకు దిగిన ఆర్‌ఎస్‌ఎఫ్ కన్వీనర్ ఎం. నాగార్జున, వైవీయూ కన్వీనర్ భరత్‌లను పెండ్లిమర్రి ఎస్‌ఐ రోషన్.. వైస్ చాన్సలర్ వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు వైస్ చాన్సలర్‌తో మాట్లాడారు. విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలు ఎటువంటి నిబంధనలు పాటించక పోయినప్పటికీ అనుమతులు లభించడం ఏమిటని ప్రశ్నించారు. అదే విధంగా నకిలీ ధ్రువపత్రాలు సమర్పించిన కళాశాలలపై చర్యలు చేపట్టాలన్నారు. ఇటువంటి కళాశాలల భాగోతంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

హమాలీలకు దుస్తుల పంపిణీ

కడప కల్చరల్ : స్థానిక హబీబుల్లా వీధిలో సోమవారం పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ జన్మదిన వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో హమాలీలకు నూతన వస్త్రాలను అందజేశారు. సంస్థ కో ఆర్డినేటర్ రంజిత్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వారం రోజులపాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కడప కోటిరెడ్డి సర్కిల్ : 2017–18 విద్యా సంవత్సరానికి పారా మెడికల్ ట్రైనింగ్ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణను కడప జిల్లాలో గుర్తింపు పొందిన పారా మెడికల్ శిక్షణ కేంద్రాలలో ఇస్తారన్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను వచ్చే నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు ఏపీపీఎంబీ.ఓఆర్‌జీ.ఐఎన్ వెబ్‌సైట్‌ను పరిశీలించాలన్నారు.

నంద్యాలలో సానుభూతి పనిచేసింది

కడప కోటిరెడ్డి సర్కిల్ : ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి మృతి చెందడంతో ఆయన పట్ల ఉన్న సానుభూతి ఉప ఎన్నికల్లో పనిచేసిందని, దాని వల్లే టీడీపీ అభ్యర్థి గెలుపొందాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకవైపు భూమా నాగిరెడ్డి సానుభూతి, మరోవైపు రాష్ట్ర అధికార యంత్రాంగం మొత్తం మంత్రి వర్గం, ఇతర అధికార వ్యవస్థలన్నీ అక్కడ మినిట్ టు మినిట్ సమాచారాన్ని చేరవేస్తూ ఎక్కడ పార్టీకి వ్యతిరేకత ఉందో అక్కడ అనుకూలంగా సామ, దాన, బేధ, దండోపాయాలతో గెలుపొందారన్నారు. మంచినీళ్ల ప్రాయంగా రూ. కోట్ల ధనాన్ని విచ్చలవిడిగా పంపిణీ చేశారని ఆరోపించారు. డబ్బు పంపిణీలో పోలీసులు ప్రతిపక్ష పార్టీని కట్టడి చేస్తూ అధికార పార్టీకి అనుకూలంగా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ చేసేలా సాయపడ్డారని ఆరోపించారు. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజా పలుకుబడి కలిగిన నాయకులు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశమే ఉండదన్నారు. నంద్యాల ఓటర్ల తీర్పు కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తుందని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న నీలి శ్రీనివాసరావు

నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం


ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాలు

ప్రొద్దుటూరు టౌన్ : ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటం ఆడుతోందని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి గొర్రె శ్రీనివాసులు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీ రుణాల మంజూరులో బీసీ, మైనార్టీ, కాపు, ఎస్సీ, ఎస్టీలకు చెందిన అర్హులైన వారు కాకుండా టీడీపీ కమిటీ సభ్యులు సిఫార్సు చేసిన వారి బంధువులను, పార్టీ కార్యకర్తలను ఎంపిక చేశారన్నారు. దీంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని పేర్కొన్నారు. కొందరు కమిటీ సభ్యులు సంతకాలు చేసేందుకు డబ్బులు కూడా తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. వెంటనే కమిటీలను రద్దు చేసి దరఖాస్తు చేసుకున్న ప్రతి నిరుద్యోగికి రుణం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీలు 1430 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 208 యూనిట్లు మంజూరు చేశారని తెలిపారు. మైనార్టీలు 933 మంది దరఖాస్తులు చేస్తే కేవలం 208 మందికే రుణాలు మంజూరు అయ్యాయని.. ఇది అన్యాయం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన రుణాలను కేటాయించాలన్నారు. బీసీ, ఎస్సీ, మైనార్టీల పట్ల ప్రభుత్వం వివక్ష చూపిందని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శేషన్నకు వినతిపత్రం అందించారు.

మద్యం దుకాణాలు తొలగించాలని ఆందోళన


మద్యందుకాణంవద్ద నిరసన తెలుపుతున్న మహిళలు

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న రెండు మద్యందుకాణాల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని.. వాటిని తొలగించాలని సోమవారం మహిళలు మద్యం దుకాణాల వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యందుకాణాలను నివాస ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. ప్రతినిత్యం నిత్యావసర పనులపై బయటకు వెళ్లాలంటే మద్యంబాబులతో తలనొప్పిగా మారిందన్నారు. చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటే కష్టంగా ఉందన్నారు. రాత్రివేళల్లో మద్యంసేవించి ఇళ్ల వద్దే పడుకుంటున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థినులు రాత్రి వేళ ట్యూషన్ నుంచి రావాలంటే అవస్థలు పడుతున్నారని తెలిపారు. వెంటనే మద్యం దుకాణాలను తొలగించి వేరే ప్రాంతానికి మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తుంపెర, బిందు సేద్య పరికరాలపై జీఎస్టీ ప్రభావం ఉండదు

పులివెందుల రూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ ప్రభావం తుంపెర, బిందు సేద్య పరికరాలపై పెద్దగా ప్రభావం ఉండదని జిల్లా ఏపీఎంఐపీ పీడీ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలో ఏర్పాటు చేసిన బిందు సేద్య యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బిందు, తుంపెర సేద్య పరికరాలపై 18 శాతం జీఎస్టీ కారణంగా పెరిగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పరికరాలు సరఫరా చేసే కంపెనీలతో చర్చించి వాటి రేట్లను తగ్గించినట్లు తెలిపారు. దీని కారణంగా గతంలో వీసీకి హెక్టారుకు ధర రూ.33వేలు కాగా.. ప్రస్తుతం రూ.31వేలకు తగ్గిందన్నారు. అదే విధంగా కూరగాయల డ్రిప్‌పై రూ.7వేలు, పసుపు డ్రిప్‌పై రూ.8వేలు తగ్గిందన్నారు. వీటితోపాటు ఇతరత్రా వాటిపై ధరలు తగ్గాయన్నారు. కేవలం కొన్ని యూనిట్లపై మాత్రం ధరలు పెరిగాయన్నారు. జూన్ చివరి వరకు దరఖాస్తు చేసిన రైతులకు పాత ధరలకే పరికరాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

జీతం తక్కువ... పని ఎక్కువ

రాయచోటి రూరల్ :

విద్యా వ్యవస్థలో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించే సీఆర్‌పీల జీవనం దుర్భరంగా మారింది. వీరికిచ్చే గౌరవ వేతనంలో మూడేళ్లుగా ఎలాంటి మార్పు లేదు. దీనికి తోడు ప్రతి నెలా కాకుండా రెండు, మూడు నెలలకోసారి జీతాలు వస్తుండటంతో కుటుంబ పోషణ సరిగా నడవక మానసికంగా కుంగిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న సీఆర్‌పీల(క్లస్టర్ రిసోర్స్ పర్సన్) జీవితం దయనీయంగా మారింది.

చాలీచాలని వేతనాలు

జిల్లాలోని 51 మండలాల్లో సుమారు 253 మంది సీఆర్‌పీలు, రాయచోటి నియోజకవర్గంలో 40 మంది సీఆర్‌పీలు సర్వశిక్షా అభియాన్ కింద విద్యా వ్యవస్థలో పని చేస్తున్నారు. వారితో పాటు ఎంఐఎస్ కో–ఆర్డినేటర్‌లు, ఐఈఆర్‌టీలు డేటా ఎంట్రీ ఆపరేటర్‌లు, వర్క్ పార్ట్‌టైమ్‌కు చెందిన వారు జిల్లా వ్యాప్తంగా పలు విభాగాల్లో పని చేస్తున్నారు. వీరంతా కాంట్రాక్టు ప్రాతిపదికన నియమితులయ్యారు. ఎంఐఎస్ కో–ఆర్డినేటర్‌లకు నెలకు రూ.12వేలు, ఐఈఆర్‌టీలకు రూ.15వేలు, డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు రూ.10వేలు, సీఆర్‌పీలకు రూ.8500లు వేతనాలను అందిస్తున్నారు. అందులోనే ఫోన్ బిల్లు, నెట్ బిల్లుతో పాటు టీఏలు కూడా వినియోగించుకోవాల్సి వస్తోంది.

చాలీచాలని జీతాలతో పని చేస్తున్నాం



చాలీచాలని జీతాలతో పని చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాం. దీనికి తోడు పని కూడా ఎక్కువగా ఉంటోంది. కుటుంబ పోషణకు మాకు వచ్చే జీతాలు చాలడం లేదు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి వేతనాలు పెంచాలని కోరుతున్నాం. – ఓబులేసు, సీఆర్‌పీ, చిన్నమండెం

- తక్కువ వేతనాలతో సీఆర్‌పీలు సతమతం
- పనిభారంతో మానసిక ఒత్తిడి

ఇదిలా ఉంటే 2016 అక్టోబర్‌లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమాన పనికి సమాన వేతనం అమలు పరచాలి



కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని కోరుకుంటున్నాం. అన్ని ప్రభుత్వ పనులకు అన్నివిధాలుగా సహకరిస్తున్నాం. విద్యా అభివృద్ధికి మా వంతు కృషిచేస్తున్నాం. కష్టపడిపని చేస్తున్నాం. అధికారులు మా కష్టాన్ని గుర్తించి వేతనాలు పెంచాలి. – మనోహర్, సీఆర్‌పీ, చిన్నమండెం

పనిభారంతో ఒత్తిడి

విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, ప్రగతి నివేదికలు తయారు చేయడం, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో బోధకుడు సెలవుపెడితే అక్కడ విధులు నిర్వహించడం వీరి కర్తవ్యం . దీనికి తోడు ఈ ఏడాది వేసవిలో మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా బడి బయటి పిల్లలను గుర్తించి, వారిని పాఠశాలల్లో చేర్పించడం, ఉపాధ్యాయులకు శిక్షణ తరగతుల నిర్వహణ ఏర్పాట్లు కూడా సీఆర్‌పీలకే అప్పగించారు. అలాగే ప్రభుత్వ బడుల్లో పదో తరగతిలో సాధించిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ర్యాలీలు నిర్వహించాలి. తాజాగా ప్రభుత్వం చేపట్టిన విద్యా గణన సర్వేను వీరికే అప్పగించారు. ఇలా ప్రభుత్వం అన్ని రకాల విధులకు వీరిని వినియోగించుకోవడంతో వీరిపై పనిభారం పెరిగి తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.

అధికార దుర్వినియోగంతోనే టీడీపీ గెలుపు


ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు : డబ్బు, అధికార దుర్వినియోగమే నంద్యాలలో టీడీపీ గెలిచేలా చేసిందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆరోపించారు. పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం ఆయన మాట్లాడుతూ అధికారంలో ఏ పార్టీ ఉంటే ఉప ఎన్నికలలో ఆ పార్టీనే గెలుస్తుందన్నారు. పార్టీ కేడర్ బాగా పనిచేశారని, ఎవరూ అధైర్యపడొద్దని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎలాగైనా గెలవాలని అధికార దుర్వినియోగం చేసి, ఒక్కో ఓటుకు రూ. 5 వేల నుంచి 10 వేల వరకు పంచి ఓటర్లను కొన్నారని ఆరోపించారు. తన క్యాబినెట్ అంతా అక్కడే ఉన్నారని, మూడు దఫాలు సీఎం పర్యటించారని, సుమారు రూ.200 కోట్లు ఖర్చు చేశారన్నారు. 90 శాతం వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం అనుకున్న తరుణంలో మంత్రి అఖిలప్రియ, ఆమె సోదరుడు తాము తల్లిదండ్రులు లేని వారమని, మీరే మాకు అన్ని అని ప్రచారం చేయడంతో సెంటిమెంటుకు కరిగిన ఓటర్లు వారికే ఓట్లు వేశారన్నారు. అది న్యాయపరమైన గెలుపు కాదని, ధనంతో, పోలీసులు సహకారంతో తెచ్చుకున్న గెలుపని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం


ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి : నంద్యాల ఉప ఎన్నికలలో ప్రజలిచ్చిన తీర్పును వైఎస్సార్ సీపీ గౌరవిస్తుందని రాయచోటి ఎమ్మెల్యే జి.శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించినా ఫలితం ఉండదని.. 2019లో జరిగే సాధారణ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి ఓట్లు వేసుకోండంటూ ప్రజలకు అధికార పార్టీ మాయమాటలు చెప్పిందన్నారు. వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యేను గెలిపిస్తే నియోజకవర్గంలో ఏ అభివృద్ధి పని జరగనివ్వమని.. ప్రజలను ఒకింత భయానకానికి గురి చేయడంతోనే అధికార పార్టీ అభ్యర్థి గెలుపొందాడన్నారు. తాము ప్రచారానికి వెళ్లిన సమయంలో కూడా అనేక మంది ప్రజలు 2019 ఎన్నికల్లో తామంతా వైఎస్ఆర్‌సీపీకి మద్దతుగా నిలుస్తామని చెప్పడం గమనించామన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ నిధులను విడుదల చేయకపోవడం దారుణమన్నారు. నంద్యాల ఎన్నికల సందర్భంగా పార్టీ పరంగా జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటామన్నారు. రాబోయే రోజులలో ప్రజాభిమానాన్ని చూరగొని విజయం సాధిస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

రాబోయే రోజుల్లో బూత్‌కమిటీలదే కీలకపాత్ర

- నంద్యాల ఫలితాలపై అధైర్యపడనవసరంలేదు
- గడప గడపకు నవ్యాంధ్ర నవరత్నాలను తీసుకెళ్లాలి
- రాజంపేట లోక్‌సభ సభ్యుడు పెద్దిరెడ్డిమిథున్‌రెడ్డి


సభకు హాజరైన పార్టీ శ్రేణులు (ఇన్‌సెట్) సభలో మాట్లాడుతున్న ఆకేపాటి, పక్కన ఎంపీ మిథున్‌రెడ్డి

రాజంపేట : రాబోయే రోజుల్లో బూత్ కమిటీలే కీలకపాత్ర వహించాల్సి ఉంటుందని రాజంపేట లోక్‌సభ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాజంపేట పట్టణ శివార్లలో ఉన్న సిటీ కల్యాణ మండపంలో నవ్యాంధ్ర నవరత్నాలు, బూత్ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పుడు వాగ్దానాలు చేసి గత ఎన్నికల్లో సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలపై అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహనరెడ్డి పోరాటం చేస్తున్నారని, ఆ పోరాటమే రాబోయే రోజుల్లో అధికారం తెచ్చిపెడుతుందని పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహనరెడ్డికి అండగా నిలబడి విజయం సాధించే దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు.

అవి దుర్మార్గపు ఉప ఎన్నికలు ఆకేపాటి

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో దుర్మార్గపు ఉప ఎన్నికలు జరిగాయన్నారు. అధికారం, పోలీసులు, డబ్బును ఉపయోగించుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ విధంగా అధికార దాహంతో జరిగిన ఎన్నికలు ఎన్నడూ చూడలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలు టీడీపీ పాలనతో విసిగివేసారి పోయి ఉన్నారన్నారు. తాను ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటానని, వారి కోసమే తాను కృషిచేస్తానన్నారు. ముందు కార్యకర్తలు, ఆపై వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, ఆ తర్వాత నా కుటుంబమని స్పష్టం చేశారు. గతంలో జరిగిన వాటన్నింటిని సర్దుబాటు చేసుకొని ముందుకుపోయే విధంగా పార్టీ బలోపేతం కోసం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, పట్టణ కన్వీనర్ పోలా శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళీరెడ్డి, ఆకేపాటి సోదరుడు అనిల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు శరత్‌కుమార్‌రాజు, జీవీ సుబ్బారెడ్డి, నాగా సుధాకరరెడ్డి, పసుపులేటి సుధాకర్, నడివీధి సుధాకర్, ఎంపీపీ అజంతమ్మ, మండలపార్టీ కన్వీనర్లు గోపిరెడ్డి, ఆరంరెడ్డి, భాస్కరరాజు, మైనార్టీ నేతలు జావిద్‌అలీ, మసూద్, పట్టణ ఎస్సీసెల్ నేత దండుగోపితో పాటు పార్టీ అనుబంధ సంఘాల నేతలు, వివిధ మండలాలకు చెందిన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నీటి సంరక్షణ పనులు ముమ్మరంగా చేపట్టాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం

కడప సెవెన్‌రోడ్స్‌: వర్షాలు కురుస్తున్నందున నీటి సంరక్షణ పనులు ముమ్మరంగా చేపట్టాలని సోమవారం కలెక్టర్లు, జల వనరులశాఖ ఇంజినీర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్‌ పనులు వేగవంతం చేయాలన్నారు. వాటర్‌ సెక్యూరిటీ ప్రధానాంశంగా తీసుకోవాలన్నారు. రైతులకు తమ పంటపొలాల్లో ఫాంపాండ్స్‌ నిర్మించుకోవాలని, ఇందుకు వారిని ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో 28 ప్రాజెక్టు పనులు ఒకటి లేదా రెండు వారాల్లో పూర్తి చేయాలని, మిగతా ప్రాజెక్టు పనులను యాక్షన్‌ ప్లాన్‌ ప్రకారం పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. రిజర్వాయర్లు, చెరువులు, నీటి కుంటలలో పూర్తి స్థాయిలో నీరు నిల్వకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్‌ బాబూరావునాయుడు, జలవనరులశాఖ సీఈ వరదరాజులు, ఎస్‌ఈ గోపాల్‌రెడ్డి, స్పెషల్‌ కలెక్టర్‌ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బాధితునికి న్యాయం జరిగేలా చర్యలు

గ్రీవెన్‌ సెల్‌లో ఎస్పీ బాబూజీ అట్టాడ


ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

కడప అర్బన్‌: జిల్లాలో వివిధ పోలీస్‌ స్టేషన్ల పరిధిల్లో నుంచి వచ్చి తమకు జరిగిన అన్యాయంపై చేసే ఫిర్యాదులలో ప్రతి బాధితునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ బాబూజీ అట్టాడ అన్నారు. సోమవారం జిల్లాలో పోలీసు కార్యాలయం ఆవరణంలోని తన చాంబర్‌కు వచ్చిన బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బాధితునికి న్యాయం చేయాలని కోరారు. సంబంధిత పోలీసు అధికారులు కూడా బాధితుల న్యాయాన్యాయాల గురించి విచారించాలన్నారు.

మా(ర్క్)ర్పు మొదలైందా..!

విశ్వవిద్యాలయంలో మార్పులకు శ్రీకారం


వైవీయూ పరిపాలన భవనం (ఇన్‌సెట్‌) ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో కీలకమైన విభాగాల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయా.. అంటే అవుననే అంటున్నాయి విశ్వవిద్యాలయ వర్గాలు. వైవీయూ మూడో వైస్‌ చాన్సలర్‌గా ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి 2016 అక్టోబర్‌ 17న విశ్వవిద్యాలయంలో పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టారు. ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే విశ్వవిద్యాలయంలో పెద్ద ఎత్తున మార్పులు ఉంటాయని అందరూ భావించారు. అయితే ప్రస్తుతం పనిచేస్తున్న వారిని డిస్టర్బ్‌ చేయడం ఎందుకనో.. లేక మరే ఇతర కారణాలో కానీ వారి పదవీ కాలపరిమితి ముగిసినప్పటికీ పూర్వపు వైస్‌ చాన్సలర్‌ నియమించిన వారినే కొనసాగించారు. దాదాపు 10 నెలల కాలం పూర్తయినా పరిపాలన పరంగా అవసరమైన చిన్న చిన్న మార్పులు మినహా కీలకమైన విభాగాల్లో ఎటువంటి మార్పులు చేయలేదు. అయితే ఇటీవల చోటు చేసుకున్న పలు పరిణామాలతో తనదైన మార్కు వేసేందుకు అవకాశం లభించడంతో నూతన టీం ఏర్పాటు చేసేందుకు సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సీడీసీ విభాగానికి నూతన డీన్‌గా సోమవారం నియమించారు. మరో రెండు మూడు రోజుల్లో పరీక్షల విభాగం, ప్రవేశాల విభాగం బాధ్యులను సైతం మార్పు చేసేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. దీంతో విశ్వవిద్యాలయంలో చోటు చేసుకుంటున్న మార్పులపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

దేవగుడి వీఆర్వోపై విచారణ జరిపించాలి

కడప సెవెన్‌రోడ్స్‌ : జమ్మలమడుగు మండలం దేవగుడి గ్రామ వీఆర్వో చంద్రశేఖర్‌రెడ్డిపై విచారణ జరిపించాలని మైలవరం మండలం తలమంచిపట్నానికి చెందిన లింగుట్ల సుమంత్‌బాబు సోమవారం కలెక్టర్‌ బాబూరావునాయుడుకు విన్నవించారు. తలమంచిపట్నం గ్రామస్తుడైన వీఆర్వో చంద్రశేఖర్‌రెడ్డిపై గతంలో రెండు కేసులు నమోదై రెండుసార్లు సస్పెండ్‌ కూడా అయ్యారని పేర్కొన్నారు.అయినా ఆయన తీరు మారలేదని చెప్పారు. తన తల్లి పేరు మీద ఖాతా నంబరు 761, పట్టాదారు పాసు పుస్తకం నెంబరు 467798లో రెండున్నర ఎకరాలు డీకేటీ పట్టా చేయించారని, ఆయన కుటుంబానికి సుమారు 24 ఎకరాల భూమి ఉందన్నారు. తలమంచిపట్నం గ్రామ పొలం సర్వే నెంబరు 706లోని డీకేటీ భూమిని రూ. 5 వేలు చొప్పున కొనుగోలు చేసి, దాన్ని మళ్లీ ఎకరా రూ.70 వేలకు విక్రయించారని తెలిపారు. సోలార్‌ ప్రాజెక్టు భూముల విషయంలో అవకతవకలకు పాల్పడ్డారని తెలిపారు. ఆయనపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారుల పనితీరుకు గ్రేడింగ్

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్‌ బాబూరావునాయుడు

కడప సెవెన్‌రోడ్స్‌: అధికారుల పనితీరుకు ఏ బీ సీ గ్రేడింగ్‌ ఇస్తాం. సి–గ్రేడ్‌ వచ్చిన అధికారిపై చర్యలు తప్పవని కలెక్టర్‌ బాబూరావు నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇస్తున్న ప్రాధాన్యతాంశాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. సోమవారం కలెక్టర్‌ బాబూరావునాయుడు వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. ఎన్టీఆర్‌ గృహనిర్మాణం కింద మంజూరైన గృహాలకు ఈనెల 31వ తేదీలోపు గ్రౌండింగ్‌ నిర్వహించాలన్నారు. వనం–మనం కింద ఇళ్ల ముందు మొక్కలు నాటేలా లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. స్వచ్ఛ భారత్, ఎన్టీఆర్‌ గృహ నిర్మాణంలో జిల్లా వెనుకబడి ఉందని, ఈ రెండు అంశాలపై ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాను మొదటిస్థానంలోకి తీసుకు రావాలన్నారు. సెప్టెంబరులో స్వచ్ఛ భారత్‌ కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని కూడా పరిపూర్తి చేయాలన్నారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్‌ సభా భవనంలో ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు, ఆర్‌డబ్ల్యూఎస్‌ ఇంజినీర్లతో స్వచ్ఛ భారత్‌పై సమీక్ష ఉంటుందన్నారు. అక్టోబరు నుంచి ప్రతివారం డివిజన్‌ వారీగా స్వచ్ఛ భారత్‌పై సమీక్షిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఓ తిప్పేస్వామి, హౌసింగ్‌ పీడీ ప్రసాద్, డీఆర్వో నరసింహారావు, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, పీఆర్‌ ఎస్‌ఈ నాగేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్‌ ఈడీ శ్రీలక్ష్మి, డీపీఓ సుబ్రమణ్యం, ఐసీడీఎస్‌ పీడీ మమత, మైనార్టీ అధికారి ఖాదర్‌బాషా ఇతర అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బకాయిలు చెల్లించాలి

ధర్నాలో ఏఐటీయూసీ నాయకుల డిమాండ్‌



కలెక్టరేట్‌ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కడప సెవెన్‌రోడ్స్‌ : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌ బకాయిలు, గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్‌ చేస్తూ ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్‌ యూనియన్‌ రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం కలెక్టరేట్‌ ఎదుట ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్‌.నాగసుబ్బారెడ్డి, వర్కర్స్‌ యూనియన్‌ గౌరవాధ్యక్షుడు ఎస్‌.చాన్‌బాషా మాట్లాడుతూ కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. ఆరు నెలలుగా బిల్లులు, గౌరవ వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కాంట్రాక్టర్లకు మొబలైజేషన్‌ పేరిట కోట్ల రూపాయలు విడుదల చేస్తున్న చంద్రబాబు సర్కార్‌కు కార్మికుల సమస్యలు పట్టడం లేదని మండిపడ్డారు. వర్కర్స్‌ యూనియన్‌ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శారదమ్మ, రంగమ్మలు మాట్లాడుతూ వారానికి మూడు కోడిగుడ్లు సరఫరా చేసి ఆరు రోజుల డబ్బులు కట్‌ చేయడం మానుకోవాలని చెప్పారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలు ఇవ్వాలన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వర్కర్స్‌ యూనియన్‌ జిల్లా ఉపాధ్యక్షుడు కేసీ బాదుల్లా, సులోచనమ్మ, వెంకట శివారెడ్డి, సహాయ కార్యదర్శులు అబ్దుల్‌ ఘని, రమీజ, ఖాజా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆరోగ్యమాత ఉత్సవాలు

కడప కల్చరల్‌ : ఆ ప్రశాంతమైన వాతావరణంలోకి అడుగు పెట్టగానే మనసు ఎంతో తేలికపడుతుంది. బాధలన్నీ మాయమైనట్లు అనిపిస్తుంది. నిజమే ఆ ప్రాంగణంలో అడుగు పెడితే ఆరోగ్యాన్ని అందించే ఆ తల్లి ఒడిలో స్వాంతన పొందినట్లే! ఆమె పేరు ఆరోగ్యమాత. కడప నగరంలో ఆ మె పేరిట ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం ఏర్పడింది.

నేటి నుంచి ఉత్సవాలు:

కడప నగరం రైల్వేస్టేషన్‌ వద్దగల వేలాంగణి ఆరోగ్యమాత ఉత్సవాలను మంగళవారం నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు నిర్వహించనున్నారు. జిల్లాలో క్రైస్తవం విస్తరించిన అనంతరం క్రిస్టియన్‌లేన్, రైల్వేస్టేషన్, మరియాపురం ప్రాంతాలలో క్రైస్తవ సంస్థలు ఆవిర్భవించాయి. ప్రస్తుతం ఆరోగ్యమాత చర్చి ఉన్న ప్రాంతం ఒకప్పుడు పెద్ద గోతులు, ముళ్ల కంపలతో నిండి ఉండేది. బళ్లారి, గుత్తి ప్రాంతాలలో క్రైస్తవ బోధనలు చేస్తున్న గురువులు ఈ ప్రాంతానికి వచ్చి రైల్వేస్టేషన్‌కు సమీపంలోని ప్రస్తుతం చర్చి ఉన్న స్థలంలో చిన్న కొట్టాన్ని నిర్మించి, అందులో ప్రార్థనలు చేసేవారు. తర్వాత ఆ స్థలాన్ని అభివృద్ధి చేసి చిన్న మందిరాన్ని నిర్మించారు. విశ్వాసుల సంఖ్య క్రమంగా పెరగడంతో దాని స్థానంలో చర్చిని నిర్మించారు.

1977 ప్రాంతంలో నాటి కడప పీఠాధిపతులు ఎస్‌ఏ అరుళయ్య ఆరోగ్యమాత పుణ్యక్షేత్రాన్ని పూర్తి స్థాయిలో తీర్చిదిద్దారు. పాత చర్చితోపాటు మరో చర్చి నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది.

2007లో నాటి గురువులు ఫాదర్‌ సగిలి ప్రకాశ్‌ నూతన చర్చి నిర్మాణానికి పనులు ప్రారంభించారు. 2009లో కొత్త చర్చి పూర్తయింది. మోస్ట్‌ రెవరెండ్‌ 'పెడ్రో లోపేజ్‌ క్వింటానా' చర్చిని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ చర్చికి ఫాదర్‌ కన్నా జయన్న ప్రధాన గురువులుగా ఉన్నారు. ఏటా ఈ క్షేత్రంలో ఆరోగ్యమాత పేరిట తిరునాల నిర్వహిస్తారు. అందులో భాగంగా మంగళవారం నుంచి నవదిన ఉత్సవాలను సాయంత్రం 5 గంటలకు కడప పీఠాధిపతులు రెవరెండ్‌ ఫాదర్‌ బిషప్‌ గల్లెల ప్రసాద్‌ దివ్య బలిపూజ అనంతరం పతాకావిష్కరణ చేసి ప్రారంభిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 5.30 నుంచి 8.00 గంటల వరకు ప్రముఖ మత గురువులు ఆధ్యాత్మిక అంశాలపైన ఆరోగ్యమాత గురించి ప్రసంగించనున్నారు. సెప్టెంబరు 8న ఆ దివ్య మాత జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.


ఆరోగ్యమాత చర్చి

ప్రొద్దుటూరు కల్చరల్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విగ్రహాల వద్ద ప్రత్యేకంగా సెట్టింగ్స్ అదుర్స్ అనేలా రూపొందించారు. లైటింగ్ డెకరేషన్, విగ్రహాలతో ప్రత్యేక అలంకరణ, ఫ్లవర్, టెంపుల్, అంబ్రెల్లా డెకరేషన్లను కమిటీల వారు కళాకారులతో తీర్చిదిద్దారు. భక్తులకు కనులవిందు చేసే గణనాథుల విగ్రహాలతోపాటు డెకరేషన్ అందరినీ ఆకట్టుకుంటోంది. స్థానిక కొర్రపాడు రోడ్డులోని కాటన్ మర్చంట్స్ వారు ఏర్పాటు చేసిన టెంపుల్ సెట్టింగ్, అంబ్రెల్లా, దేవాతా మూర్తుల సెట్టింగ్ పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది.

■ వైఎంఆర్ కాలనీలోని వరసిద్ధి వినాయక కమిటీ వారు సరస్వతీదేవి విద్యామందిరం సమీపంలో ఏర్పాటు చేసిన టెంపుల్ సెట్టింగ్, పీకాక్ సెట్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

సెట్టింగ్స్ అదుర్స్

వినాయక మండపాల వద్ద ప్రత్యేక ఆకర్షణ









పెన్నాలో ప్రవాహం



భారీ వర్షాల వల్ల పెన్నానది మూడు రోజుల పాటూ ఉధృతంగా ప్రవహించడంతో భూగర్భజలాలు పెరిగాయి. పెన్నానీటిని కేసీ కాల్వల ద్వారా చెరువులకు వదలడంతో తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందని అధికారులు చెబుతున్నారు. మరో ఆరు నెలల వరకు భూగర్భ నీటి మట్టం బాగుంటుందని రైతులు భావిస్తున్నారు. పంటలకు ఎంతో మేలని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- చెన్నూరు



తెలుగు వెల

తెలుగు అమలుకు ప్రభుత్వం కృషి చేయ

కావ్యాలను అందించిన భాష, కవులకు సత్కీర్తినందించిన భాష. దేశభాషలందు తెలుగు లెస్స అనిపించిన భాష. దేశ మాతకు ఆభరణంగా నిలిచిన భాష...తెలుగు. వ్యావహారిక భాషే సాహిత్యభాషగా, ప్రామాణికభాషగా ఉండాలని ఉద్యమించిన సుప్రసిద్ధ తెలుగుభాషావేత్త గిడుగు రామమూర్తి పంతులు. ఆ మహనీయుని సంస్మరణగా ఏటా ఆయన పుట్టినరోజు ఆగస్టు 29ని తెలుగునాట తెలుగుభాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా సాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం.

నేడు తెలుగు భాషా దినోత్సవం



కడప కల్చరల్ :

వైఎస్సార్ జిల్లాతో తెలుగు భాషకు ఎనలేని అనుబంధం ఉంది. తెలుగుభాష ఉనికిని చూపిన కలమల్ల, ఎర్రగుడిపాడు శాసనాలు ఇక్కడే లభించాయి. తెలుగు భాషాభివృద్ధినే శ్వాసించిన బ్రౌన్ కార్యస్థానం మన జిల్లానే.

■ సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణ దేవరాయల అష్టదిగ్గజ కవుల్లో ముగ్గురు కవులు మన జిల్లా వారే! తెలుగు సాహిత్యంలో దాదాపు అన్ని ప్రక్రియలకు ప్రదాన వేదికగా నిలిచింది మన జిల్లా. ఇలాంటి ఈ జిల్లాలో నేడు తెలుగు భాషాదీపం కొట్టుమిట్టాడుతోంది.

ఎక్కడేసిన గొంగళి అక్కడే..

ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగు భాషాభివృద్ధి పట్ల ఎన్నో సంస్కరణలు చేశారు. డాక్టర్ వైఎస్ దానికి మరింతగా మెరుగులు దిద్ది వ్యావహారిక భాష అమలుకు మెరుగులు దిద్దారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లో దాదాపు ఆంగ్లంలోనే కార్యకలాపాలు సాగుతున్నాయి. తెలుగు పేరుతో వెలిసిన ప్రస్తుత పాలక పార్టీ నిర్లక్ష్య ధోరణి భాషను క్రమంగా నిర్వీర్యం చేస్తోంది.

■ మూడున్నరేళ్లు గడిచినా అధికారభాషా సంఘం ఊసే లేదు. ఆటుపోట్లు ఎదుర్కొని అతి కష్టంపై ప్రాచీన భాష హోదా దక్కించుకుని సంవత్సరం కావస్తున్నా ఒరిగిందేమీ లేదు. మైసూరులోని తెలుగు ప్రాంతీయభాష కార్యాలయాన్ని మన రాష్ట్రానికి తెచ్చుకోలేక పోయాం. ఇంతవరకు తెలుగు అభివృద్ధికి ప్రభుత్వ కార్యచరణ లేదు.

■ ప్రస్తుతం భాష కేవలం సాహిత్యంపైనే ఆధారపడి ఉంది. సాహితీ సృజనలో భాగమైన పుస్తకాల ప్రచురణ ఖర్చు కవులు, రచయితలకు తలకుమించిన భారమవుతోంది.

జిల్లాలో..

రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లాగా మన జిల్లాలో కూడా ఆంగ్ల మాధ్యమ పాఠశాలల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీనికితోడు ప్రభుత్వమే మున్సిపల్ పాఠశాలలన్నింటినీ ఆంగ్ల మాధ్యమంలోకి మార్చాలన్న నిర్ణయం తీసుకోవడంతో తెలుగుభాష ఉనికికే ప్రమాదం ఏర్పడింది.

■ భాష అంటే ఏమిటో తెలియని ఆరేడు సంవత్సరాల బాలల మెడల్లో 'ఆంగ్లమే మాట్లాడతాం...తెలుగు మాట్లాడం...' అంటూ బోర్డులు వేసిన దయనీయ స్థితి గతంలో జిల్లాలోని పాఠశాలల్లో ఉండడం భాషాభిమానులను కలిచివేస్తోంది.

■ ఇటీవల జిల్లాకు విచ్చేసిన ప్రముఖ భాషావేత్త డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ 'ఎప్పుడూ విదేశాల భజన చేస్తున్న ఈ ప్రభుత్వం తెలుగుభాషా వ్యతిరేకి' అని వ్యాఖ్యానించడం గమనార్హం. ప్రభుత్వంపై భాషాభిమాన సంఘాలు తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తేగానీ ఆశించిన ఫలితం లభించదన్న మాట చేదు నిజం.

అభిమానం కొరవడింది..



తెలుగు వారికి తెలుగుభాష పట్ల అభిమానం కొరవడిందని చెప్పడానికి సిగ్గుగా ఉంది. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆంగ్లం వైపు బలవంతంగా నెడుతున్నారు. ప్రభుత్వం కూడా తెలుగుభాషకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది. సాక్షాత్తు భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆదివారం తెలుగుభాష అభివృద్ధికి కృషి చేసినపుడే తెలుగు వారమనిపించుకుంటామని వ్యాఖ్యానించడం గమనార్హం.

- డాక్టర్ తవ్వా వెంకటయ్య, తెలుగుభాషా పరిశోధకులు

తెలుగు పండుగను ఇలా..



వ్యావహారిక భాషోద్యమ కర్త గిడుగు రామమూర్తి పంతులు జయంతిని ఆయన చిత్రపటానికి పూలమాల వేయడంతో సరిపెట్టకూడదు. ఆయన సంస్మరణగా తెలుగు అభివృద్ధికి పలు కార్యక్రమాలను, ముఖ్యంగా పాఠశాలల్లో నిర్వహించాల్సి ఉంది. తమిళనాడుతోపాటు వారి మాతృభాషా వికాసం కోసం కన్నడ, బెంగాలి ప్రాంతాలలో పెద్ద ఎత్తున సంస్కరణలు జరుగుతున్నాయి. భాషా వికాసం కోసం నిర్మాణాత్మక విధానాలు లేకపోవడం బాధాకరం. తెలుగుభాష అభివృద్ధి మండలి ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి.

- డాక్టర్ వేంపల్లె గంగాధర్, కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కార గ్రహీత

అదిరిన వేషం



కమలాపురం పట్టణంలో వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా కళాకారుల వేషధారణ విశేషంగా ఆకట్టుకుంది. గుంతకల్లు బ్యాండ్, ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన మహంకాళి ట్రూప్ కళాకారులు వేసిన వేషధారణలు భక్తులను ఆకట్టుకున్నాయి. బృందం నాయకుడు రవికుమార్ వేసిన మహంకాళి వేషధారణ, కాళికా మాత రాక్షసులతో చేసిన యుద్ధ విన్యాసాలు అలరించాయి.

- కమలాపురం

ముగిసిన పవిత్రోత్సవం



తాళ్లపాకలో చెన్నకేశవస్వామి ఆలయంలో సోమవారం వైదిక సంప్రదాయ కార్యక్రమాలలో భాగంగా పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, పవిత్రవితరణ కార్యక్రమాలును నిర్వహించారు. పవిత్రోత్సవాలలో భాగంగా ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

- తాళ్లపాక (రాజంపేట)

...ఎప్పుడు నెరవేరేదీ..?

...ాలని ప్రజల విన్నపం

ఇదేనా గౌరవం

- మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు భాషను రద్దు చేసిన ప్రభుత్వం

ప్రొద్దుటూరు : వినాయక చవితి పండుగ రోజున రాష్ట్ర ప్రభుత్వం ...ర్వహించిన సన్మాన సభలో నూతన ఉపరాష్ట్రపతి వెంకయ్య ...ాయుడు పాలనా వ్యవహారాలన్నీ తెలుగు భాషలోనే నిర్వ...ించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ...ధికారంలో ఉన్న నేతలతోపాటు సాహితీ వేత్తలంతా వెంకయ్య ...ాయుడు మాటలను స్వాగతించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ ...ర్యలు ఇందుకు భిన్నంగా ఉన్నాయనడానికి ఇదే ఉదాహరణ. ...క్క రాష్ట్రాల్లో మాతృభాషను తప్పనిసరిగా అమలు చేసేలా ...యా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి. అయితే మన ...ాష్ట్రంలో మాత్రం ప్రభుత్వం ఏకంగా మున్సిపల్ పాఠశాలల్లో ఈ ...డాది నుంచి తెలుగు భాషనే కనుమరుగు చేశారు. ఇందుకు ...ంబంధించి ఈ ఏడాది ఆరంభంలోనే 14, 27 జీఓలను ప్రభు...్వం జారీ చేసింది.

...ందోళన చేస్తున్న విద్యార్థులు ..

...ల్లాకు సంబంధించి కడప కార్పొరేషన్‌తోపాటు ప్రొద్దుటూరులో ...మున్సిపల్ పాఠశాలలు నడుస్తున్నాయి. కడప కార్పొరేషన్ ...రిధిలో 43 ప్రాథమిక పాఠశాలలు, మూడు ప్రాథమికోన్నత ...ాఠశాలలు, 7 ఉన్నత పాఠశాలలు ఉండగా, ప్రొద్దుటూరులో ...5 ప్రాథమిక పాఠశాలలు, 9 ఉన్నత పాఠశాలలు ...డుస్తున్నాయి.

- కాగా ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలల్లో తప్పనిసరిగా ఆంగ్ల ...ాషను చదివేలా నిబంధనలను జారీ చేశారు. గత ఏడాది ...నిమిదో తరగతి చదివిన విద్యార్థులు ఈ ఏడాది 9వ తరగతి ...ంగ్లిషు మీడియంలో చదవడం సాధ్యమా లేదా అన్న విషయా...్ని ప్రభుత్వం పరిశీలించలేదు.
- ప్రొద్దుటూరులోని ఎద్దుల వెంకటసుబ్బమ్మ మున్సిపల్ ...ాలికోన్నత పాఠశాలలో మొత్తం 674 మంది విద్యార్థినులు చదు...ుతుండగా వీరిలో 357 మంది తమకు తెలుగు మీడియం ...ావాలని పాఠశాలలో చేరారు. ఇలాంటి వారికి ప్రభుత్వమే ...మాధానం చెప్పాలి. చివరికి తమకు తెలుగు మీడియం కావాలి ...హా ప్రభో అంటూ విద్యార్థులు రోడ్డెక్కాల్సిన దయనీయ ...రిస్థితి ఏర్పడింది.
- ఈనెల 3న ప్రొద్దుటూరులోని మున్సిపల్ పాఠశాలలోని విద్యా...్థులు తరగతులను బహిష్కరించి తమ నిరసనను వ్యక్తం చేయ...ా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ఈనెల 16న ...మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. పైగా వచ్చే నెల 11 ...ుంచి త్రైమాసిక పరీక్షల నిర్వహణకు అధికారులు ప్రశ్నాపత్రా...ను సరఫరా చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు ఈ అంశంపై అటు ...ిద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

వసతులు కల్పిస్తే పతకాలు తెస్తాం..



పాఠశాలలో ఉన్న వసతులతోనే ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో, జాతీయస్థాయిలో రాణించాం. గతేడాది ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి పోటీల్లో కాంస్యపతకం సాధించా. ఇప్పటి వరకు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రెండుసార్లు పతకం సాధించాం. ప్రభుత్వం మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే మరిన్ని పతకాలు సాధిస్తాం.

- సులోచన, రెజ్లింగ్ క్రీడాకారిణి, కడప

క్రీడలకు ప్రోత్సాహం అందించాలి..



క్రీడలకు ప్రభుత్వాలు ప్రోత్సాహం అందించాలి. ఎంతసేపు పేరొచ్చిన క్రీడలనే పట్టించుకుంటున్నారు తప్పితే.. గ్రామీణ క్రీడలను పెద్దగా పట్టించుకోవడం లేదు. క్రికెట్, బ్యాడ్మింటన్ వంటి క్రీడలతో పాటు అన్ని క్రీడలకు సమప్రాధాన్యత ఇచ్చినప్పుడు క్రీడాభివృద్ధి సాధ్యమవుతుంది.

- కె. రాజేశ్వరి, సీనియర్ క్రీడాకారిణి,



మన జిల్లా అంత విస్తీర్ణం కలిగిన దేశాలు సైతం ఒలంపిక్స్‌లో సత్తాచాటుతున్నాయి. మనం మాత్రం జాతీయస్థాయిని దాటి ముందుకు వెళ్లలేని పరిస్థితి. 130 కోట్ల జనం ఉన్న మనదేశంలో గతేడాది ఒలంపిక్స్‌లో సాధించిన పతకాల సంఖ్య రెండంటే రెండే. జిల్లా జనాభాతో సమానంగా ఉండే చిన్న చిన్న దేశాలు సైతం పతకాల పంట పండిస్తుంటే.. ప్రతిభ ఉన్నా.. ప్రోత్సాహం.. సరైన శిక్షణ.. సౌకర్యాలు కరువై మన క్రీడాకారులు ముందుకు వెళ్లలేని పరిస్థితి. మనదేశ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న జాతీయ క్రీడాదినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. ఈ సందర్భంగా జిల్లాలోని క్రీడల పరిస్థితులపై ప్రత్యేక కథనం..

ఆటంకాలు..!

కడప స్పోర్ట్స్:

రాష్ట్రంలోని 13 జిల్లాలకు ఉన్న ఏకైక క్రీడా పాఠశాల వైఎస్‌ఆర్ క్రీడాపాఠశాల. ఈ క్రీడాపాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో పతకాలు సాధిస్తూ సత్తాచాటుతున్నారు. అయితే అక్కడితోనే నిలిచిపోతున్నారే తప్ప అంతర్జాతీయ స్థాయికి మాత్రం వెళ్లలేకపోతున్నారు. దీనికి కారణం వసతుల పరంగా మరింత మెరుగవ్వాల్సిన పరిస్థితి.

- రెండు సంవత్సరాలుగా క్రీడాసామగ్రి అందకపోవడం, నేటికీ క్రీడాదుస్తులు, ట్రాక్‌షూట్, షూ వంటివి అందకపోవడం వీరి సాధనపై ప్రభావం చూపుతోంది. దీంతో పాటు క్రీడాకారులకు వసతి సమస్య ప్రధానంగా పీడిస్తోంది. దీనికి తోడు అథ్లెటిక్స్ సాధన చేసేందుకు ట్రాక్ లేక ఇబ్బందులు తప్పడం లేదు. మొత్తం మీద ఫర్వాలేదనిపిస్తున్నప్పటికీ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ కనబరిస్తే క్రీడాపాఠశాల విద్యార్థులు అద్భుతాలు సృష్టించే అవకాశం ఉంది.

డీఎస్‌ఏ మైదానం.. వర్షం వస్తే జలమయం..

కడప నగరంలో 1963లో దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ప్రకాశం డీఎస్‌ఏ స్టేడియం ఒక్కటే అన్ని క్రీడలకు దిక్కుగా మారింది. అప్పటి నుంచి నేటి వరకు మరో మైదానం ఏర్పాటుకు చర్యలు లేకపోవడంతో ఈ మైదానమే అన్నింటికీ దిక్కుగా మారింది.

- చిన్నపాటి వర్షం కురిసినా మైదానం ముద్దవుతుంది. ఒకటిరెండుసార్లు మినహా స్టేడియంలో కనీస మరమ్మత్తులు కూడా నిర్వహించని పరిస్థితి. దీనికి తోడు శాప్ నుంచి నిధులు రాకపోవడంతో పాటు 2010 నుంచి ప్లే అండ్ పే (ఆడు–చెల్లించు) విధానం అమలులోకి వచ్చింది. దీని ప్రకారం స్టేడియంలో క్రీడలే కాకుండా ఇతర కార్యక్రమాలు, రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు ఆస్కారం లభించింది. డీఎస్‌ఏ నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించి మైదానాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇలా వచ్చిన మొత్తంతోనే డీఎస్‌ఏ మైదానం నిర్వహణకు, క్రీడాపరికరాల సామగ్రి కొనుగోలు ఇతరత్రాత సరిపెట్టుకోవాల్సి వస్తోంది.

నిధుల కొరతతో నీరసిస్తున్న క్రీడలు..

మన జాతీయ క్రీడ హాకీ. దీని ప్రగతికి జిల్లాలో ఆశించినస్థాయిలో లేదు. జిల్లా నుంచి ఎందరో క్రీడాకారులు జాతీయస్థాయిలో సత్తాచాటినా.. ఇప్పటి వరకు నగరంలో సొంతమైదానం లేదు. 2004 నుంచి 2009 వరకు పులివెందులలో హాకీ అకాడమీ ఏర్పాటు చేసినా ప్రస్తుతం మూతపడి ఉంది. దీనిని ఆగస్టు చివరినాటికి అందుబాటులోకి తెస్తామని శాప్ వీసీ అండ్ ఎండీ బంగారు రాజు హామీ ఇచ్చినా నేటికీ అందుబాటులోకి రాలేదు.

- ఇక కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్, మార్షల్‌ఆర్ట్స్, ఆర్చరీ వంటి క్రీడలు సైతం దాతలు, అసోసియేషన్‌ల సహకారంతో ముందుకు సాగుతున్నాయే తప్ప ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి ప్రోత్సాహం లేకపోవడం విశేషం.

వ్యాయామవిద్య.. అమలు మిథ్య..

జిల్లాలో పలు పాఠశాలల్లో మైదానాలు కొరత వేధిస్తుండగా.. మరికొన్ని పాఠశాలల్లో క్రీడా పరికరాలు లేక విద్యార్థులు పూర్తిస్థాయిలో క్రీడల్లో రాణించలేకపోతున్నారు. ఉన్న అరకొర వసతులతోనే రాణిస్తున్నప్పటికీ వ్యాయామ ఉపాధ్యాయులను కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల క్రమశిక్షణకు, విద్యార్థులకు ప్రార్థన నిర్వహించడం వంటి పనులకే పరిమితం చేస్తుండటం గమనార్హం.

మైదానాల అభివృద్ధిలో నత్తతోనే పోటీ..

జిల్లాలో క్రీడామైదానాలను అభివృద్ధి చేసేందుకు ఉపాధి పథకం కింద పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఎటువంటి ప్రగతి లేదు. 191 మైదానాలను అభివృద్ధి చేసేందుకు గుర్తించగా ఇప్పటి వరకు 171 మైదానాలను అభివృద్ధి చేసేందుకు అంగీకరించి ఇందులో 150 మైదానాల అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఇందులో 141 మైదానాలకు పనులు ప్రారంభించమని కోరగా ప్రస్తుతం 70 మైదానాల్లో పనులు జరుగుతుండగా.. ఇప్పటి వరకు 1 మైదానం మాత్రమే పూర్తవడం విశేషం. దీంతో పాటు జిల్లాలో ఏర్పాటు చేయనున్న క్రీడా వికాస్ కేంద్రాల ప్రగతి సైతం స్థలసేకరణ దశలోనే ఉండటం గమనార్హం.

దాహం.. దాహం

ప్రొద్దుటూరు క్రైం : ఎత్తైన భవంతులు.. ఆధునిక హంగులు.. ఆస్పత్రి ఆవరణలోకి అడుగుపెట్టగానే అందంగా కనిపించే పచ్చదనం. అవన్నీ చూస్తే కార్పొరేట్ ఆస్పత్రిలా కనిపిస్తుంది. కానీ ఆస్పత్రిలోకి తొంగి చూస్తే మాత్రం పేరు గొప్ప ఊరు దిబ్బ అనేలా సమస్యలు దర్శనమిస్తాయి. ఏ గ్రేడ్ ఆస్పత్రి అని చెప్పుకోవడానికి బాగుంది కానీ.. గ్రేడ్‌కు తగ్గట్టు కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరం. జిల్లా ఆస్పత్రిలో గతంలో కంటే ఓపీ బాగా పెరిగింది కానీ దానికి తగ్గట్టు సౌకర్యాలు మాత్రం ప్రభుత్వం కల్పించలేదు.





దుకాణంలో నుంచి మంచి నీరు తెచ్చుకుంటున్న మహిళ, ఆస్పత్రి ఆవరణలో దాతలు సమకూర్చిన మంచి నీటి ట్యాంకు

- మంచినీరును దుకాణాల్లో కొంటున్న రోగులు
- ఎలక్ట్రీషియన్ లేక తీవ్ర తరమవుతున్న సమస్యలు
- ఇంత పెద్దాసుపత్రికి ఒక్క వెంటిలేటర్ కూడా లేదు
- జిల్లా ఆస్పత్రిని చుట్టుముట్టిన సమస్యలు

మంచి నీరు లేక అవస్థలు

జిల్లా ఆస్పత్రిలో 350 పడకలు ఉన్నాయి. ఆస్పత్రిలో రోజు సుమారు 200మందికి పైగా వార్డుల్లో ఇన్‌పేషెంట్లు ఉంటారు. వారికి సహాయంగా వచ్చిన వారు సుమారు 300 మంది పైగా ఉంటారు. అలాగే రోజు బయటి నుంచి వచ్చేవారు 700–800 మంది దాకా ఉంటారు. ఆస్పత్రి ప్రాంగణంలో దాతలు ఏర్పాటుచేసిన ప్యూరిఫైడ్ నీళ్ల ట్యాంక్ ఉంది. ఆస్పత్రిలో ఎక్కువగా వృద్ధులు ఉంటారు. వారికి అందుబాటులో నీళ్ల సౌకర్యం కల్పించాలి. ఆస్పత్రిలోని రెండో అంతస్తులో వార్డులు ఉన్నాయి. తాగునీరు కావాలంటే పైఅంతస్తుల నుంచి ప్రాంగణంలో ఉన్న ట్యాంకి వద్దకు రావాల్సి ఉంటుంది. ఇటీవల ఆస్పత్రి సిబ్బంది దాని నిర్వహణను పట్టించుకోకపోవడంతో నీరు సక్రమంగా రావడం లేదు. దీంతో పేషెంట్లు డబ్బు పెట్టి బయట దుకాణాల్లో కొంటున్నారు. నీటి సరఫరా సరిగా లేకపోవడంతో వార్డుల్లో ముక్కు మూసుకొని గడపాల్సిన పరిస్థితి నెలకొంది. నీరు సరిగా సరఫరా కాకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

ఎలక్ట్రీషియన్ లేక ఇబ్బందులు

ఆస్పత్రిలో రెండేళ్ల నుంచి ఎలక్ట్రీషియన్ లేరు. 100 పడకల ఏరియా ఆస్పత్రిగా ఉన్నప్పుడు ఎలక్ట్రీషియన్ ఉండేవాడు. అయితే ప్రస్తుతం 350 పడకల స్థాయి పెరిగినా ఆస్పత్రిలో ఎలక్ట్రీషియన్ లేకపోవడంతో రోజు సమస్యలు తలెత్తుతున్నాయి. కొద్దిరోజుల క్రితం ఎస్‌ఎన్‌సీయూ వార్డులో రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఫొటో థెరపీ విభాగంలో ఉన్న ఆరుగురు పసికందులను అత్యవసర విభాగానికి తరలించారు. ఇటీవల లేబర్ వార్డులో ట్యూబ్‌లైట్ స్విచ్ వేస్తుండగా బోర్డులో నుంచి మంటలు వ్యాపించి స్టాఫ్ నర్సు చెయ్యి కాలిపోయింది. వార్డులు, ఓపీ విభాగంలో చాలాచోట్ల లైట్లు కాలిపోయాయి. కొన్ని వార్డుల్లో విద్యుత్ బోర్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు బయటి నుంచి ఎలక్ట్రీషియన్‌ను పిలిపించుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు. అయితే రాత్రివేళల్లో ఉన్నట్టుండి విద్యుత్ సరఫరా ఆగిపోతే బయటి వ్యక్తులు వచ్చే పరిస్థితి లేదని సిబ్బంది చెబుతున్నారు. ఎస్‌ఎన్‌సీయూ విభాగానికి ప్రత్యేకంగా జనరేటర్‌ను ఏర్పాటుచేయాలి. కరెంట్ పోయిన సమయంలో వెంటనే జనరేటర్ వేసేలా ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయి. ఎస్‌ఎన్‌సీయూ విభానికి జనరేటర్ ఏర్పాటు చేయలేదు.

వెంటిలేటర్ సౌకర్యం కలేనా!



జిల్లా ఆస్పత్రిలో వెంటిలేటర్ సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయంలో పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా ఆస్పత్రికి అత్యధికంగా రోడ్డు ప్రమాద క్షతగాత్రులు వస్తుంటారు. వెంటిలేటర్ ఉంటే వారి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంది. గతంలో వెంటిలేటర్ ఉండగా దాన్ని మూలన పడేశారు. ఆపరేషన్ చేసే సమయంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే పేషెంట్‌కు వెంటిలేటర్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. వెంటిలేటర్ లేకపోవడంతో డాక్టర్లు కూడా భయంతో ఆపరేషన్లు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది. ఇంకా ఆస్పత్రిలో పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో బైక్‌లు, కార్లు ప్రాంగణంలోనే నిలుపుతున్నారు. దీంతో ఆస్పత్రికి వచ్చే 108 అంబులెన్స్‌లకు ఇబ్బందిగా మారింది. అలాగే ఆస్పత్రికి నడవలేని పేషెంట్లు వస్తే వారిని లోపలికి తీసుకొని వెళ్లడానికి సిబ్బంది ఎవ్వరూ రావడం లేదు. దీంతో బంధువులే వారిని ఆస్పత్రిలోని ఓపీ విభాగానికి తీసుకువెళ్తున్నారు.

వెంటిలేటర్ కావాలని అడిగాం



ఆస్పత్రికి వెంటిలేటర్ కావాలని అధికారులను అడిగాం. వార్డుల్లో తొందరలోనే మంచినీటి సౌకర్యం కల్పిస్తాం. ఎలక్ట్రీషియన్ విషయమై చాలాసార్లు ఉన్నతాధికారులను అడిగాం. అయితే బయటి వ్యక్తుల ద్వారా పనులు చేయించుకోవాలని అధికారులు ఆదేశాలిచ్చారు.

– లక్ష్మీప్రసాద్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్.

పేదల పట్టాలకు సాంకేతిక రక్ష

సాక్షి ప్రతినిధి, కడప: ఇంటి పట్టాల మంజూరులో అక్రమాలు, బోగస్ పట్టాలతో ప్రభుత్వ భూములు ఆక్రమించే వారికి చెక్ పెట్టి నిజమైన లబ్ధిదారులకు రక్షణ కల్పించడానికి కలెక్టర్ డాక్టర్ బాబూరావునాయుడు కొత్త విధానం అమలు చేయబోతున్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తయారుచేసిన ఇంటి పట్టాలతో లబ్ధిదారులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చేయడానికి శ్రీకారం చుట్టబోతున్నారు. కడప నగరంతో పాటు జిల్లాలోని పట్టణాలు, మేజర్ మండల కేంద్రాల్లో భూముల విలువ అమాంతం పెరిగింది. దీంతో భూకబ్జాదారులు కొందరు రెవెన్యూ అధికారులతో చేతులు కలిపి ప్రభుత్వ భూములు, ప్రభుత్వం ఇప్పటికే పేదలకు మంజూరు చేసిన ఇంటి స్థలాలను దిగమింగే కార్యక్రమాలు జోరుగు సాగుతున్నాయి. కలెక్టర్ డాక్టర్ బాబూరావునాయుడు గత నాలుగు నెలలుగా జరిపిన పరిశీలనలో వేలాదిమంది పేదలు తమ ఇంటి స్థలాల విషయంలో వివాదాలు తలెత్తి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నట్లు గుర్తించారు. తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల్లో రికార్డుల్లో లేని పట్టాలు పుట్టించి న్యాయపరమైన వివాదాలు లేవనెత్తి పేదల ఇంటి స్థలాలు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న స్థలాలను తమ పరం చేసుకుంటున్న అనేక సంఘటనలు కలెక్టర్ దృష్టికి వచ్చాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుక్కోవడానికి ఆయన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలని యోచించారు. సంబంధిత అధికారులతో చర్చించి ఇక మీదట మంజూరు చేయబోయే ఇంటి పట్టాలకు ప్రత్యేకంగా హాలోగ్రామ్, బార్ కోడింగ్‌తో పాటు మరో నాలుగు సెక్యూరిటీ ఫీచర్లు కలిగిన ఇంటి పట్టాలు ప్రత్యేకంగా తయారు చేయించారు. ఇందులో రెండు మాత్రమే ఇంటి పట్టా మీద కనిపిస్తాయి. మిగిలిన నాలుగు ఫీచర్లు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో చూస్తేనే కనిపిస్తాయి. దీని వల్ల లబ్ధిదారుని పట్టా అసలుదో, నకిలీదో క్షణాల్లో గుర్తించే అవకాశం లభిస్తుంది. జిల్లావ్యాప్తంగా త్వరలో జారీ చేయబోతున్న 5,000 ఇంటి పట్టాలన్నీ ఈ సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన ఫాంలోనే మంజూరు చేయబోతున్నారు. అక్రమార్కులు వీటిని కలర్, బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్ తీసినా దాని మీద కాపీ అని ముద్ర వచ్చేలా సెక్యూరిటీ ఫీచర్లు రూపొందించారు. ఈ రకంగా జారీ చేసే ఇంటి పట్టాల వల్ల భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తబోవని కలెక్టర్ బాబూరావునాయుడు సాక్షి ప్రతినిధికి చెప్పారు. తహసీల్దార్లు ఇక మీదట ఇంటి పట్టాలు మంజూరు చేయాలనుకునే లబ్ధిదారుల జాబితాను కలెక్టరేట్‌కు పంపి ఇక్కడి నుంచి అనుమతి పొందాకే పట్టాలు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన చెప్పారు.

కడప అగ్రికల్చర్:

బంతి సాగు.. లాభాలు బాగు

- సెప్టెంబర్, అక్టోబర్‌లో సాగుకు అనుకూలం
- నారు, నాట్లు వేసే విధానంలో జాగ్రత్తలు
- ఎరువులు, సస్యరక్షణ చర్యల తోనే పంట దిగుబడులు

వివాహాలు, పూజలు, ఇతర శుభ కార్యాలకు పూలు తప్పని సరిగా వినియోగిస్తారు. దాదాపు అన్ని సీజన్లలో పూలకు మంచి డిమాండ్ ఉంటుంది. ఒక్కోసారి స్థానికంగా దొరక్క ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి తెప్పించుకుంటున్నారు. మన దగ్గర సారవంతమైన భూములు ఉన్నా రైతులకు సరైన అవగాహన లేకపోవడంతో పూల సాగుపై దృష్టి పెట్టడం లేదు. బంతిపూల సాగుతో తక్కువ కాలంలోనే అధిక లాభాలను పొందవచ్చని జిల్లా ఉద్యానశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు వెంకటేశ్వరరెడ్డి, రవీంద్రారెడ్డి చెబుతున్నారు. బంతిపూల మొక్కలు నాటే విధానం, ఆశించే చీడ పీడలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వారు వివరిస్తున్నారు.

అనుకూల వాతావరణం..

బంతి సాగుకు నీడలేని మెట్టనేలలు చాలా అనుకూలం. సూర్యరశ్మితోపాటు చల్లని వాతావరణం ఉంటే నాణ్యమైన పుష్పాలు వస్తాయి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నాటిన తోటల్లో నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయి.

నారు...నాట్లు

నారు పెంచడానికి ఎత్తైన మడులు తయారు చేసుకోవాలి. ఎకరం తోట సాగు చేయడానికి 800 గ్రాముల నుంచి కిలో విత్తనం సరిపోతుంది. విత్తనాలు చల్లడానికి ముందు ప్రతి చదరపు మీటరు నారుమడికి 10 కిలోల పశువుల ఎరువు వేయాలి. మళ్లపై చీమలు, చెదలు పట్టకుండా పాలిడార్ చల్లాలి. విత్తనాలు చల్లిన మళ్లపై 5 నుంచి 7 రోజుల్లో మొలకలు వస్తాయి. నెల వయసున్న మూడు, నాలుగు ఆకులు కలిగిన మొక్కలను నాటుకోవాలి. ఉదయం లేదా సాయంత్రం వేళ నాట్లు వేస్తే బాగా పాతుకుంటాయి.

నీటి యాజమాన్యం...

నారు నాటిన 55–60 రోజుల వరకు అంటే శాఖీయ పెరుగుదల సమయం లోను, పూత దశ లోను నేలలో తగినంత తేమ ఉండేలా చూడాలి.



ఖాజీపేట మండలం దుంపలగట్టు వద్ద సాగు చేసిన బంతిపూలు

ఏ దశలోనైనా మొక్కలు నీటి ఎద్దడికి గురైతే పెరుగుదల, పూల దిగుబడి తగ్గుతుంది. అందువల్ల నీటి తడులు ఇచ్చే సమయాన్ని అనుసరిస్తుండాలి.

ఎరువులు... సస్యరక్షణ..

- దుక్కిలో ఎకరానికి 20 టన్నుల పశువుల ఎరువు, 40 కిలోల నత్రజని, 90 కిలోల భాస్వరం, 80 కిలోల పొటాష్ వేయాలి.
- నారు నాటిన 35 రోజులకు మొక్కల ఎదుగులను బట్టి 20 నుంచి 40 కిలోల నత్రజని ఎరువు పైపాటుగా వేసి నీరు పెట్టాలి.
- బంతి పూల తోటలపై పేనుబంక, తామర పురుగులు, మొగ్గ తొలుచు పురుగు, నారుకుళ్లు, ఆకు మచ్చ తెగులు ఆశించే అవకాశం ఉంటుంది.
- పేనుబంక పురుగులు మొగ్గలను ఆశించి నష్టపరుస్తాయి. దీనివల్ల పూల ఎదుగుదల లేక నాణ్యత కోల్పోతాయి.
- తామర పురుగులు ఆకులు, పూలను ఆశించి రసాన్ని పీల్చడంతో గోధుమ రంగులోకి మారి ఎండిపోతాయి. వీటి నివారణకు 1.5 మిల్లీ లీటర్ల డైమిథోయేట్ మందు లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.
- నేలలో తడి, వేడి వాతావరణం ఎక్కువగా ఉంటే నారుకుళ్లు తెగులు వ్యాపిస్తుంది. ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కాప్టాన్ కలిపి పిచికారీ చేయాలి.
- తేమతో కూడిన వెచ్చని వాతావరణంలో ఆకు మచ్చ తెగులు వ్యాప్తి చెందుతుంది. లీటరు నీటికి 2.5 గ్రాముల మాంకోజెబ్ మందు పిచికారీ చేస్తే ఈ తెగులును నివారించుకోవచ్చు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

ఎత్తుగా పెరిగే ఆఫ్రికన్ బంతి రకాలలో పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. చివరగా పూత మొగ్గలు ఏర్పడతాయి. ఆ సమయంలో నిటారుగా పెరుగుతున్న బంతి మొక్క కాండపు చివరి భాగాన్ని ముందుగానే గిల్లేస్తే అనేక పక్క కొమ్మలు తొందరగా ఏర్పడతాయి. వీటిపై పూలు ఏర్పడి దిగుబడి పెరుగుతుంది. గుబురుగా పెరిగే రకాలకు పించింగ్ అవసరం లేదు. బంతి పూలు బాగా విచ్చుకున్న తరువాత కోయాలి. పూలను ఉదయం కాని, సాయంత్రం వేళల్లో కోయడం మంచిది. కోతకు ముందు నీటి తడి ఇస్తే పూలు నిల్వ ఉంటాయి. సకాలంలో పూలను కోస్తుంటే పూల దిగుబడులు పెరుగుతాయి.

ఈ మరుగుదొడ్లను ఎలా ఉపయోగించుకోవాలి...?

- జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అపరిశుభ్రంగా మరుగుదొడ్లు
- పట్టించుకోని ఉపాధ్యాయులు, అధికారులు



అపరిశుభ్రంగా మరుగుదొడ్ల లోపలిభాగం



పైకప్పులేని బాలికల మరుగుదొడ్లు



మరుగుదొడ్లకు ముందు ఉన్న కంపచెట్లు

మైదుకూరు టౌన్ : మా పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను ఎలా ఉపయోగించుకోవాలిరా దేవుడా...? అంటూ మైదుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలలో వందలాది విద్యార్థులు ఉండగా వారికి కేవలం మూడు మరుగుదొడ్లను మాత్రమే ఏర్పాటు చేశారు. గతంలో సుప్రీం కోర్టు అధికారులు పాఠశాలలో తనిఖీ చేసినప్పుడు ఇక్కడ మరుగుదొడ్లతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్వయంగా వారే తేల్చి చెప్పినా పాఠశాల ఉపాధ్యాయుల్లో మాత్రం మార్పురావడం లేదు. ఉన్న మరుగుదొడ్లకు పైకప్పులు లేవు. పక్కనే ఉన్న భవనాలపై నుంచి చూస్తే అందరికీ కనిపిస్తుండటంతో విద్యార్థినులు మరుగుదొడ్లను ఉపయోగించుకోలేకపోతున్నారు. అంతేకాదు ఉన్న మరుగుదొడ్లను కనీసం శుభ్రం చేసేందుకు నీరు కూడా పాఠశాలలో లేదు. ప్రతి ఏడాది పాఠశాల అభివృద్ధికి వచ్చే నిధులను ఏమాత్రం పరిశుభ్రతకు ఉపయోగిస్తున్నారో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికే తెలియాలి. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మమ్మను వివరణ కోరగా ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.10వేలు అభివృద్ధి కోసం ఇస్తుందన్నారు. ఒక్కసారి శుభ్రం చేస్తే మున్సిపాలిటీలోని వారు రూ.1200 తీసుకుంటారన్నారు. అందుకోసం అదనంగా రూ.800 ఖర్చు అవుతుందని వారు ఇచ్చే డబ్బు ఐదునెలలకు సరిపోతుందన్నారు. దీనికి తోడు కొద్దిరోజులుగా మరుగుదొడ్లలో నుంచి వెళ్లే పైపులు పగిలిపోవడంతో సమస్య మరింత ఎక్కువైందని ఆమె తెలిపారు.

జిల్లా జడ్జి గారికి..

జెడ్పీ హైస్కూల్ విద్యార్థినుల విన్నపం

లీగల్ (కడప అర్బన్) : 'జిల్లా జడ్జి గారికి, జెడ్పీ హైస్కూల్ మైదుకూరు బాలికలు రాసుకున్న మనవి. సార్, మా పాఠశాలలో దాదాపు 500 మంది బాలికలు ఉన్నారు. రెండు నెలలుగా టాయిలెట్స్ శుభ్రం చేయలేదు. టాయిలెట్స్‌లో నీరు లేదు, ఉదయం నుంచి సాయంత్రం వరకు టాయిలెట్స్‌కు వెళ్లలేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. హెచ్‌ఎం మేడమ్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. దయవుంచి, తమరు చర్య తీసుకుని న్యాయం చేయండి. ఇట్లు 10 వతరగతి విద్యార్థినులు, జెడ్పీ హైస్కూల్, మైదుకూరు.' అని విద్యార్థినులు తమ ఆవేదనను జిల్లా ప్రధాన న్యాయమూర్తికి స్వయంగా లేఖ రాశారు.

స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

తక్షణమే స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ హోదాలో, సెక్రటరీ ద్వారా మైదుకూరు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలికి నోటీసులను జారీ చేశారు. తగిన సమాధానం చెప్పాలని, సరైన సౌకర్యాలను కల్పించాలని నోటీసులో పేర్కొన్నారు. లేకుంటే సుమోటో కేసు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.



మైదుకూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు రాసిన లేఖ

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



వసుంధర మృతదేహం

కడప అర్బన్ : అత్తింటి వేధింపులకు ఓ వివాహిత అదే ఇంటిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కడప నగర శివార్లలోని పుట్లంపల్లెలో సోమవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. రిమ్స్ సీఐ మోహన్ ప్రసాద్, మృతురాలి బంధువులు తెలిపిన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. చెన్నూరు మండలం ఓబుళంపల్లె గ్రామం నజీర్‌బేగ్ పల్లెకు చెందిన లక్ష్మిదేవి, లక్షుమయ్యల కుమార్తె వసుంధర (22)కు, కడప నగరం పుట్లంపల్లెకు చెందిన సరస్వతి, చిన్న సుబ్బరాయుడుల కుమారుడు కల్యాణ్ కుమార్‌కు ఐదేళ్ల క్రితం వివాహం చేశారు. ఆ సమయంలో వరకట్నం కింద 8 తులాల బంగారు ఆభరణాలు, రూ. 50 వేలు నగదు ఇచ్చారు. వీరికి వెంకటసుబ్బయ్య (4), వెంకట తేజశ్విని (2) సంతానం ఉన్నారు. ఓ ప్రైవేట్ సంస్థలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న కల్యాణ్‌కుమార్ ఇటీవల ఉద్యోగం కూడా మానేశాడు. మొదటి నుంచి తమ కుమార్తెను వేధింపులకు గురి చేస్తూనే ఉన్నారని ఆమె తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో ఇంటిలో పైభాగాన ఉన్న గదిలోకి వెళ్లి అక్కడ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారన్నారు. అత్తింటి వారి వేధింపులే ఆమె మృతికి కారణమని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ ప్రసాద్ తెలిపారు.

శాంతియుతంగా జీవించాలి

జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ



ఎస్పీ బాబూజీ అట్టాడ

రాయచోటి టౌన్ : ప్రజలందరూ శాంతియుతంగా.. సమైక్యంగా జీవించాలని జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వినాయక చవితి, బక్రీద్ పండుల నిర్వహణపై అన్ని మతాలకు చెందిన పెద్దలతో (పీస్ కమిటీ సభ్యులు) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు వస్తుంటాయి.. పోతుంటాయి కానీ మనం మాత్రమే ఇక్కడ శాశ్వతంగా కలసి మెలసి నివసిస్తుంటామన్నారు. అందుకే అందరూ సోదర భావంతో జీవించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక పెద్దలు డాక్టర్ బయారెడ్డి, ఫజల్ ఇలాహీ, దశరథరామిరెడ్డి తదితరులు మాట్లాడుతూ కులాలు, మతాల పరంగా మనం చూసుకునే ముందు మనమంతా భారతీయులమన్న భావనతో సమైక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అడిషనల్ ఎస్పీ కృష్ణారావు, మరో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసుల రెడ్డి, అర్బన్ సీఐ మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

జమ్మలమడుగు రూరల్: మండల పరిధిలోని గొరిగెనూరుకు చెందిన తలారి అరుణ అనే మహిళకు అగ్ని ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. రెండు రోజుల క్రితం వినాయక చవితి పండుగ జరుపుకునేందుకు వారు గుంతకల్లు నుంచి స్వగ్రామమైన గొరిగెనూరుకు వచ్చారు. పండుగ అయిపోవడంతో తిరిగి గుంతకల్లుకు వెళ్దామని సోమవారం సిద్ధమయ్యారు. కిరోసిన్ స్టవ్ మీద నీళ్లు కాచుకునేందుకు అగ్గి పుల్ల వెలిగించి పక్కన పడేయగా అక్కడే ఉన్న డీజల్ ట్యాంక్‌కు నిప్పు అంటుకొని ఆమె శరీరానికి మంటలు వ్యాపించాయి. ఇంటి ఆవరణంలో ఉన్న భర్త ఓబులేసు పరుగెత్తుకొచ్చి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించాడు. అయితే అప్పటికే శరీరం పూర్తిగా కాలిపోవడంతో జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హనుమంతు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఏడుగురికి జైలు

లీగల్ (కడప అర్బన్) : మద్యం సేవించి వాహనాలు నడిపిన ఏడుగురికి జిల్లా కోర్టులోని మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చినట్లు కడప ట్రాఫిక్ డీఎస్పీ భక్తవత్సలం వెల్లడించారు. వీరిలో నారాయణరెడ్డి అనే వ్యక్తికి 15 రోజులు జైలు శిక్ష, మిగిలిన ఆరుగురికి ఒక్కొక్కరికి పది రోజులు చొప్పున జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. వీరిలో మౌలాలి, దయానంద్, మహమ్మద్ గౌస్, రాజు, బహదూర్, సునీల్‌లు ఉన్నారు.

కడపలో ఎయిమ్స్ వైద్య బృందం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఎయిమ్స్ వైద్యురాలు

కడప రూరల్ : కడప నగరంలోని 41వ డివిజన్‌లో సోమవారం ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్య బృందం పర్యటించింది. ఈ డివిజన్‌లోని 120 నివాసాలకు వైద్యులు వెళ్లారు. కంటి వ్యాధులపై అధ్యయనం చేశారు. జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ రామిరెడ్డి, నేత్ర వైద్యాధికారి కంభం చిన్నయ్య సహకారంతో ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ పారుల్ జైన్ తదితరులు కంటి పరీక్షలను నిర్వహించారు. కంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామిరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ సహకారంతో కంటి వ్యాధులపై ఎయిమ్స్ వైద్యులు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సర్వే జిల్లా వ్యాప్తంగా సాగుతోందన్నారు. కాగా వైద్య పరీక్షలు నిర్వహించిన వారికి అవసరమైతే రిమ్స్‌లో ఆపరేషన్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆ బృందం సభ్యులు వైద్యులు పారుర్, జమాన్, ఏక్తా, మైముద్దీన్, అభిషేక్, కార్పొరేటర్ జమాల్‌వలి తదితరులు పాల్గొన్నారు.

వ్యవస్థాపక వారోత్సవాలను జయప్రదం చేయాలి

కడప కోటిరెడ్డి సర్కిల్ : సెప్టెంబరు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే వ్యవస్థాపక దినోత్సవ వారోత్సవాలను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రమణ, ప్రధాన కార్యదర్శి చంద్ర పిలుపునిచ్చారు. సోమవారం ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏపీ రైతు సంఘం ఆవిర్భవించి 89 సంవత్సరాలైందన్నారు. రైతు సమస్యలపై అనునిత్యం రైతుల వెన్నుతట్టి ఉద్యమాలు చేపట్టి పోరాడామన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారమే ఏకైక అజెండా అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్‌ని విజయవంతం చేయాలి

కడప ఎడ్యుకేషన్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రతలేని కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న మిలీనియం మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోగుల వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. కడపలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సమరణ కమిషన్‌ను తక్షణం నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు రామసుబ్బయ్య, మహమ్మద్‌రఫి, నారాయణరెడ్డి, చంద్రమోహన్, లీలా శ్రీనివాసులు, ప్రదీప్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులపై సామాజిక బాధ్యత

కడప కల్చరల్ : పాత్రికేయులపై సామాజిక బాధ్యత ఉందని, దాన్ని గుర్తెరిగి వారు సేవలు అందించాల్సి ఉంటుందని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి యాయా ప్రసాద్ అన్నారు. స్థానిక మిత్ర యోగా కేంద్రంలో సోమవారం రూరల్ యాక్షన్ డెవలప్‌మెంట్ సొసైటీ (రైడ్స్) ఆధ్వర్యంలో బాలలపై ఆకృత్యాలు అంశంపై పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన యాయా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో బాలికల ట్రాఫికింగ్‌ను నిరోధించడంలో ప్రసార మాధ్యమాల కీలకపాత్ర పోషిస్తాయని, అలాంటి విషయాలను పసిగట్టిన వెంటనే వారు చట్టపరిధిలో అధికారులకు సమాచారాన్ని చేరవేయాలన్నారు. గౌరవ అతిథి, ప్రముఖ యోగా థెరపిస్ట్ డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసి అడ్‌హక్ కమిటీగా ఏర్పడ్డామని, బాల్య వివాహాలు, బాలికల ట్రాఫికింగ్‌పై పారదర్శకంగా పనిచేసే సంస్థలతో తాము కలవనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు, జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయకా.. సెలవిక


లడ్డుతో కేవీ రమణ, జెడ్పీ ఉద్యోగులు


ఉట్టి కొడుతున్న ఏటూరి రామచంద్రారెడ్డి


వినాయకుని సన్నిధిలో ఎంవీఆర్ ప్రసాద్‌రెడ్డి, తదితరులు

కడప ఎడ్యుకేషన్ : కడప జెడ్పీ కార్యాలయ ఆవరణంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని సోమవారం జెడ్పీ ఉద్యోగులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే జెడ్పీ ఉద్యోగులు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి బంధువులు శ్రీనివాసులరెడ్డి, శ్రీధర్‌రెడ్డిలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంబంధిత అన్నదాన కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ గూడూరు రవి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో డీపీఓ సుబ్రయణ్యం, డిప్యూటీ సీఈఓ ఖాదర్‌బాష, పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లంకా మల్లేశ్వరెడ్డిలతోపాటు జెడ్పీ ఉద్యోగులు పాల్గొన్నారు.

24 వేలు పలికిన లడ్డు వేలం:

జెడ్పీ ఆవరణంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ఉంచిన లడ్డుకు జెడ్పీ అధికారులు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ 24 వేలకు లడ్డును దక్కించుకున్నారు.

శిల్పారామంలో..

కడప కల్చరల్ : కడప శిల్పారామంలో వినాయక చవితి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శిల్పారామం ఏఓ ఖాదర్‌వలీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద తొలుత పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాలాజీ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఏటూరి రామచంద్రారెడ్డి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో ఆయన సిబ్బందితో కలిసి ఉల్లాసంగా గడిపారు. సాయంత్రం నిర్వాహకులు భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అన్నదానం

కడప కార్పొరేషన్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని స్థానిక ద్వారకానగర్, సున్నపురాళ్లపల్లిలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ ఎంవీఆర్ ప్రసాద్ రెడ్డి, 18వ డివిజన్ కార్పొరేటర్ ఆసం శివకుమారి ముఖ్య అతిథులుగా హాజరై భక్తులకు భోజనం వడ్డించారు.

వరకట్న వేధింపు కేసులో ముగ్గురికి జైలు

లీగల్ (కడప అర్బన్) : కడప మహిళా పోలీసుస్టేషన్ పరిధిలో 2013లో నమోదైన వరకట్న వేధింపు కేసులో నేరం రుజువు కావడంతో నిందితులు ముగ్గురికి ఒక్కొక్కరికి రెండేళ్లపాటు జైలు శిక్ష, రూ. 3 వేలు జరిమాన విధిస్తూ జిల్లా కోర్టులో సోమవారం ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ ఆర్. అశోక్‌కుమార్ తీర్పు ఇచ్చారు. ఈ కేసు వివరాలను కడప మహిళా అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్ డీఎస్పీ ఆర్. వాసుదేవన్ వెల్లడించారు. కడప నగరంలోని రవీంద్ర నగర్‌కు చెందిన సయ్యద్ యాస్మిన్‌కు రాజంపేటకు చెందిన అబ్దుల్ మునాఫ్‌తో 2008 జులై నెలలో వివాహమైంది. వివాహ సమయంలో కట్నం కింద 20 తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదు, ఇంటి సామాగ్రికి రూ. 50 వేలు ఖర్చు చేశారు. మునాఫ్ తన భార్యతో సంసార జీవితం గడిపి కువైట్‌కు వెళ్లాడు. ఆ సమయంలో కుమారుడు జన్మించాడు. సదరు కుమారుడు మానసికంగా సరిగా లేడని అత్తమామలు జహరున్నీసా, షేక్ అహ్మద్‌బాషతోపాటు బావ అబ్దుల్ ముసాలిత్‌లు రూ. 5 లక్షలు అదనపు కట్నం తేవాలని, లేకుంటే కుమారుడితో సహా బయటికి వెళ్లాలని వేధించారు. బాధితురాలు యాస్మిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి 2013 జనవరి 17న నిందితుడు మునాఫ్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. బెయిల్‌పై వచ్చిన మునాఫ్, అతని తల్లిదండ్రులు, అన్నపై నమోదైన కేసు విచారణ కొనసాగింది. ఈ కేసులో పై ముగ్గురిపై నేరం రుజువు కావడంతో వారికి శిక్ష విధించారు. మరోవైపు ముసాలిత్ విదేశాల్లో ఉండగా అతనిపై మోపిన నేరం ఇంకా రుజువు కాక పెండింగ్‌లో ఉంది. ఈ కేసును ఏపీపీ హరి వాదించారు. తనకు న్యాయం జరిగిందని బాధితురాలు యాస్మిన్ హర్షం వ్యక్తం చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు.

పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలి


ప్రయోగశాలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్

వైవీయూ : విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకుని ఆ రంగంలో రాణించాలని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. పి. సుబ్బలక్షుమ్మ ఆకాంక్షించారు. సోమవారం నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరిశోధన ప్రయోగశాలను ప్రిన్సిపల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవలే స్వయం ప్రతిపత్తి సాధించిన కళాశాలకు ఈ ప్రయోగశాల అదనపు బలం చేకూర్చుతుందన్నారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి డా. బి. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ, విదేశాల్లో ఆర్జించిన జ్ఞానాన్ని, పరిశోధన ఫలాలను విద్యార్థులకు అందించేందుకు ఈ ప్రయోగశాల చక్కగా దోహదపడుతుందని వివరించారు.

బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలి

కడప కోటిరెడ్డి సర్కిల్ : ప్రతి నెల 1వ తేదీన బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి చీఫ్ ఇంజనీర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులందరినీ వయస్సు, విద్యార్హతతో నిమిత్తం లేకుండా సర్వీసులను క్రమబద్ధీకరించాలన్నారు. లేనిపక్షంలో సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

శంకరాపురంలో చోరీ

కడప అర్బన్ : కడప నగరంలోని శంకరాపురంలో ఈనెల 25వ తేదీన శ్రీదేవి అనే మహిళ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లింది. సోమవారం ఇంటికి వచ్చి చూసేసరికి రూ. 1.65 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ఇతర సామగ్రి చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. చిన్నచౌకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అందరూ ఉన్నా.. కడచూపునకు దూరమయ్యారు

కడప అర్బన్ : కడప నగర శివార్లలోని రిమ్స్ ఆవరణంలో మార్చురీ నుంచి రెండు మృతదేహాలకు 'మేము సైతం' ఆధ్వర్యంలో అంత్యక్రియలను సోమవారం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. ఖాజీపేటకు చెందిన జి. గుర్రమ్మ (58) అనే మహిళ రిమ్స్‌లో చికిత్స పొందుతూ మూడు రోజుల క్రితం మృతి చెందింది. మరో సంఘటనలో మైదుకూరుకు చెందిన గానుగపెంట శ్రీను (36) అనే వ్యక్తి అనారోగ్యంతో పాత బస్టాండ్ సమీపంలో మూడు రోజుల క్రితం మృతి చెందాడు. సోమవారం వన్‌టౌన్ పోలీసులు మేము సైతం వారికి అంత్యక్రియల కోసం అప్పగించారు. రెండు మృతదేహాలకు అంత్యక్రియలను నిర్వహించారు.

మిస్ ఇండియాకు ఎంపిక కావడం గొప్ప విషయం

కడప కోటిరెడ్డి సర్కిల్ : ఆంధ్రప్రదేశ్ నుంచి మిస్ ఇండియాకు ఎంపిక కావడం గొప్ప విషయమని జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎండీ తాహిర్ అన్నారు. ఆదివారం రాత్రి మిస్ ఇండియాకు ఎంపికైన శ్రీశశి వ్యవకరణంను హైదరాబాదులోని ఫిలిం చాంబర్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు అమ్మాయి మిస్ ఇండియాకు ఎంపిక కావడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో నేషనల్ సెలెక్షన్‌లో ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
3) డైనమో 4) పెన్సిలిన్

2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
1) 365 రోజులు 2) 30 రోజులు
3) ఒక రోజు 4) 12 గంటలు

3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
1) కింది వాతావరణం చల్లబడటం
2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
3) ఉపరితల వాతావరణం చల్లబడటం
4) కింది వాతావరణం వేడెక్కడం

4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
1) బలం 2) గాఢత
3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం

5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) శూన్యంగా ఉంటుంది
4) స్థిరంగా ఉంటుంది

6. కంప్యూటర్లలోని సమాకలన(**integrated circuit**) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
1) ఇనుము 2) మెగ్నీషియం
3) అల్యూమినియం 4) సిలికాన్

7. 'దృశా తంతువులు' (**Optical fiberes**) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
1) వక్రీభవనం
2) సంపూర్ణాంతర పరావర్తనం
3) వికిరణం 4) వివర్తనం

8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
2) విశ్వం 3) నేరం
4) రాత ప్రతులు

9. ఘర్షణ..?
1) గతి త్వరణాన్ని పెంచుతుంది
2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు

10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
1) ఎరుపు 2) నలుపు
3) నీలం 4) తెలుపు

11. 'డయోడ్'(**Diode**) ఉపయోగం ఏమిటి?
1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి

12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?





1) క్రిట్రాన్ 2) MOSFET
3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్

13. వజ్రం దేని రూపాంతరం?
1) సిలికాన్ 2) కార్బన్
3) హైడ్రోజన్ 4) సోడియం

14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
1) ఇనుము 2) కార్బన్
3) సిలికాన్ 4) సోడియం

15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
1) అతినీలలోహిత కిరణాలు
2) మైక్రో తరంగాలు
3) పరారుణ వికిరణం
4) రేడియో పౌనఃపున్య వికిరణాలు

16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
3) పాలి వినైల్ క్లోరైడ్
4) పాలి బ్యుటెన్

17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
1) పొటాషియం క్లోరైడ్
2) సెల్యూలోజ్ నైట్రేట్
3) పొటాషియం నైట్రేట్
4) సెల్యూలోజ్ అసిటేట్

18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు

19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
1) 1 2) 2 3) 3 4) 2, 3

20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
1) బెర్నొల్లీ సిద్ధాతం
2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
3) పాస్కల్ సూత్రం
4) ఆర్కిమెడిస్ సూత్రం

21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
1) మైక్రో తరంగాలు
2) పరారుణ తరంగాలు
3) శబ్ద తరంగాలు
4) అతిధ్వని తరంగాలు

22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
1) అనునాద శబ్దం
2) సంపోషక వ్యతికరణం
3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
4) శబ్ద పరావర్తనం

23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
1) ఎరుపు 2) తెలుపు
3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు

24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
1) అనుదైర్ఘ్య తరంగాలు
2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్,
నందికొట్కూరు

REAL NUMBERS

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now $(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.



Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$
$= (9p^2 + 12p + 3) + 1$
$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number *x*, we factorize it as

$x = p_1 p_2 ... p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$
$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$
$= 3^2 \times 5^2 \times 17$.

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$
ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*


Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$
If n = 2, then $6^n = 6^2 = 36$
If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$
$y = 2 \times z = 2 \times 35 = 70$
$x = 2 \times y = 2 \times 70 = 140$.

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c



BANK
POs, Clerks
Special
Reasoning

3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్లైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

తెలుసా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



వైఎస్‌ఆర్ జిల్లా | మంగళవారం | ఆగస్టు | 29 | 2017
సాక్షి

ట్యాంపరింగ్ ప్రూఫ్‌తో ఇళ్ల పట్టాల జారీ

- సాంకేతికతతో అక్రమాలకు చెక్
- అధికారులతో కలెక్టర్ బాబూరావునాయుడు



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

కడప సెవెన్‌రోడ్స్ : పేదలకు ఇళ్ల స్థలాల మంజూరు విషయంలో ట్యాంపర్ ప్రూఫ్‌తో కూడిన పట్టాలు జారీ చేస్తామని కలెక్టర్ బాబూరావునాయుడు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో నివేశన స్థలం అనుబంధం–2 నమూనాను ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ భూములను ఇంటి స్థలాలుగా పంపిణీ చేస్తున్నామన్నారు. అయితే కొందరు ఆక్రమణదారులు డూప్లికేట్ పట్టాలు సృష్టించి సమస్యలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. సమస్యకు సాంకేతిక పరిష్కారం ఉండాలనే ఉద్దేశంతో ట్యాంపరింగ్ ప్రూఫ్ పట్టా కాగితాలను తయారు చేశామన్నారు. కొత్తగా రూపొందించిన ఈ పట్టాల్లో ఆరు ప్రత్యేకమైన సెక్యూరిటీ లక్షణాలు ఉంటాయని చెప్పారు. హాలోగ్రామ్, బార్‌కోడింగ్ మాత్రం కనబడతాయని, మిగిలిన నాలుగు ఫ్యూచర్లు అంతర్గతంగా ఉంటాయని పేర్కొన్నారు, ఇందువల్ల ట్యాంపరింగ్‌కు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. పట్టా కాగితాన్ని జిరాక్స్ చేస్తే ఆ కాపీపై జిరాక్స్ చేసినట్లు అక్షరాలు వస్తాయన్నారు. ఇందువల్ల పట్టా ట్యాంపరింగ్‌కు ఎలాంటి అవకాశం ఉండదని వివరించారు. ఇకపై ఇంటి స్థలాల పంపిణీకి తహసీల్దార్లు తయారు చేసిన లబ్ధిదారుల జాబితాను కలెక్టరేట్‌కు పంపి ఆమోదం పొందిన తర్వాతే పంపిణీకి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వెనుక తేదీలు వేసి తప్పుడు జాబితాలను పంపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జేసీ–2 శివారెడ్డి, స్పెషల్ కలెక్టర్ నాగేశ్వరరావు, డీఆర్వో నరసింహారావు, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పట్టు బిగించిన చిత్తూరు

ఫాల్‌ఆన్ ఆడిన పశ్చిమగోదావరి

కడప స్పోర్ట్స్ :

కడప నగరంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల అండర్–16 క్రికెట్ పోటీల్లో భాగంగా వైఎస్ రాజారెడ్డి–ఏసీఏ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో చిత్తూరు జట్టు పట్టు బిగించింది. 288 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన చిత్తూరు జట్టు సోమవారం మరో 10 పరుగులు జోడించి 83.5 ఓవర్లలో 298 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. జట్టులోని కరణ్‌కన్నన్ 43 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన పశ్చిమగోదావరి జట్టు 72.3 ఓవర్లలో 107 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులోని కేవీఎం శశాంక్ 21, సత్యదేవ్ 16 పరుగులు చేశాడు. చిత్తూరు బౌలర్ దీపక్ రామనుజ 4 వికెట్లు, జావెద్ 3 వికెట్లు తీశారు. స్వల్ప పరుగులకే ఆలౌట్ కావడంతో చిత్తూరు ఫాలోఆన్ ఆడేందుకు పశ్చిమ గోదావరి జట్టును కోరింది. దీంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పశ్చిమ గోదావరి జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 33 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. జట్టులోని కేఎస్ఎన్ రాజు 54 పరుగులు, జాన్ రిచర్డ్స్ 17 పరుగులు చేశారు. చిత్తూరు బౌలర్లు దీపక్ రామానుజ, కరణ్‌కన్నన్ చెరో వికెట్ తీశారు. దీంతో రెండోరోజు ఆట ముగిసింది.



తలపడుతున్న చిత్తూరు-పశ్చిమ గోదావరి జట్లు

పోటీపోటీగా తూర్పు–నెల్లూరు మ్యాచ్..

కేఎస్ఆర్ఎం మైదానంలో నిర్వహిస్తున్న తూర్పుగోదావరి, నెల్లూరు మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. 4 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన తూర్పు గోదావరి జట్టు 67.3 ఓవర్లలో 141 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. జట్టులోని పాండురంగరాజు 66 పరుగులు, విజయ్ 34 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లు అజిత్ బాబు 4 వికెట్లు, ఫర్హాత్ ఖాదరి 3 వికెట్లు తీశారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 54 పరుగులు చేసింది. జట్టులోని సాయిమీనేష్‌రెడ్డి 23 పరుగులు చేశారు. తూర్పుగోదావరి బౌలర్ సూర్యచైతన్య 3 వికెట్లు తీశారు. కాగా నెల్లూరు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 140 పరుగులు చేసిన విషయం తెలిసిందే. దీంతో రెండోరోజు ఆట ముగిసింది.

కృష్ణాకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం..

కేఓఆర్ఎం మైదానంలో తలపడుతున్న మరో మ్యాచ్‌లో కృష్ణాజట్టు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. 83 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో బరిలోకి దిగిన కృష్ణా జట్టు 76.3 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని సుభాని 45 పరుగులు, సుశాంత్‌నాయుడు 21 పరుగులు చేశారు. విశాఖ బౌలర్లు శ్రీకర్‌సాయిరెడ్డి 5 వికెట్లు తీశాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన విశాఖ జట్టు ధాటిగా ఆడింది. రెండోరోజు ఆట ముగిసే సమయానికి 76.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. నితీష్‌కుమార్‌రెడ్డి 138 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. చరిత్ 28 పరుగులు చేశాడు. కృష్ణా బౌలర్లు సుభానీ 3, శ్రీచక్రి 2 వికెట్లు తీశాడు. కాగా విశాఖ తొలి ఇన్నింగ్స్‌లో 88 పరుగులకే ఆలౌట్ కాగా కృష్ణా 130 పరుగులు చేసి తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది.

మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న లక్ష్మిరాజా

కడప ఎడ్యుకేషన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 తేదీన విజయవాడలో తలపెట్టిన మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా పిలుపునిచ్చారు. సోమవారం యూటీఎఫ్ కార్యాలయంలో ఆయన ప్రసంగించారు. గత ఎన్‌డీఏ ప్రభుత్వం 2004 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారినందరినీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం పరిధిలోకి తెచ్చిందన్నారు. ఈ విధానం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్షా 65 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్షన్ సౌకర్యాలన్నీ కోల్పోవాల్సి వచ్చిందన్నారు. .అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్‌కుమార్, ఎస్వీ సుబ్బరాజులు మాట్లాడారు.

సీడీసీ డీన్‌గా ఆచార్య షావలిఖాన్



షావలీఖాన్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం కళాశాల అభివృద్ధి మండలి (సీడీసీ) డీన్‌గా ఆచార్య పి.షేక్ షావలిఖాన్ నియమితులయ్యారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ఆచార్య కె. చంద్రయ్య ఉత్తర్వులు జారీచేయగా.. వీసీ ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. కాగా ప్రస్తుతం ఈయన వైవీయూ వృక్షశాస్త్ర విభాగంలో ఆచార్యునిగా పనిచేస్తున్నారు. 2007 జూన్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమితులైన ఈయన 2013 జూన్‌లో ఆచార్యులుగా పదోన్నతి పొందారు. వృక్షశాస్త్ర విభాగం మొదటి శాఖాధిపతిగా, వృక్షశాస్త్రం, పర్యావరణశాస్త్ర విభాగాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా, ప్రవేశాల సంచాలకుల కార్యాలయం కన్వీనర్‌గా పలు బాధ్యతలు నిర్వహించారు. ఆచార్య పి.షావలిఖాన్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి సీడీసీ డీన్‌గా నియమించినందుకు వైస్‌చాన్సలర్, రిజిస్ట్రార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అఫిలియేషన్ ప్రక్రియతో పాటు ఇతర అంశాలను కూడా అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు కృషిచేస్తానని తెలిపారు.

పాత్రికేయులపై దాడికి నిరసనగా ర్యాలీ



పాత్రికేయులపై దాడికి నిరసనగా నగరంలో ర్యాలీ





కలెక్టర్‌తో మాట్లాడుతున్న జర్నలిస్టులు, ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న సంఘాల నేతలు

- చెన్నూరు ఎస్ఐపై చర్యలకు డిమాండ్
- దాడుల నివారణ కమిటీలను క్రియాశీలకం చేయాలి
- ఏపీయూడబ్ల్యూజే నాయకులు

కడప సెవెన్‌రోడ్స్ : చెన్నూరులో సాక్షి, ఈనాడు విలేకరులపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పాత్రికేయులు నగరంలో నిరసన ర్యాలీ చేపట్టారు. స్టేట్ గెస్ట్ హౌస్ నుంచి ఎర్రముక్కపల్లె మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ సాగింది. కలెక్టరేట్ వద్ద బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఏపీయూడబ్ల్యూజే నాయకుడు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో పలు ప్రాంతాల్లో జర్నలిస్టులపై దాడులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాడుల నివారణ కమిటీలను ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరుతూ తమ సంస్థ పలు ఆందోళనలు నిర్వహించిందన్నారు. స్పందించిన ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తూ జీఓ జారీ చేసినా జీఓలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. చెన్నూరు సంఘటనలో ఎస్ఐ అల్లరి మూకలను రెచ్చగొట్టడం వల్లనే ఆ దాడి జరిగిందని, బాధ్యుడైన ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సాక్షి, ఈనాడు, ఆంధ్రజ్యోతి, జెమినీ, హెచ్ఎంటీవీ, జేసీఎన్ ప్రతినిధులు, విలేకరులు పాల్గొన్నారు.

దాడులపై జర్నలిస్ట్‌లు ఎస్పీకి ఫిర్యాదు

కడప అర్బన్ : జిల్లాలో జర్నలిస్ట్‌పై దాడులను నిరసిస్తూ సోమవారం పలు ప్రాంతాలతో పాటు కడప నగరంలోనూ ర్యాలీలు, ధర్నాలు చేశారు. చెన్నూరులో ఈనెల 25 వతేదీ రాత్రి సాక్షి , ఈనాడు విలేకరులపై అల్లరి మూకలు దాడులకు తెగబడటంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. దాడులకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ బాబూజీ అట్టాడను కలిసి వినతిపత్రం అందజేశారు.

వైఎస్‌ఆర్ జిల్లా | మంగళవారం | ఆగస్టు | 29 | 2017

సాక్షి

ప్రొద్దుటూరు కల్చరల్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విగ్రహాల వద్ద ప్రత్యేకంగా సెట్టింగ్స్ అదుర్స్ అనేలా రూపొందించారు. లైటింగ్ డెకరేషన్, విగ్రహాలతో ప్రత్యేక అలంకరణ, ఫ్లవర్, టెంపుల్, అంబ్రెల్లా డెకరేషన్లను కమిటీల వారు కళాకారులతో తీర్చిదిద్దారు. భక్తులకు కనులవిందు చేసే గణనాథుల విగ్రహాలతోపాటు డెకరేషన్ అందరినీ ఆకట్టుకుంటోంది. స్థానిక కొర్రపాడు రోడ్డులోని కాటన్ మర్చంట్స్ వారు ఏర్పాటు చేసిన టెంపుల్ సెట్టింగ్, అంబ్రెల్లా, దేవాతా మూర్తుల సెట్టింగ్ పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది.

■ వైఎంఆర్ కాలనీలోని వరసిద్ధి వినాయక కమిటీ వారు సరస్వతీదేవి విద్యామందిరం సమీపంలో ఏర్పాటు చేసిన టెంపుల్ సెట్టింగ్, పీకాక్ సెట్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

సెట్టింగ్స్ అదుర్స్

వినాయక మండపాల వద్ద ప్రత్యేక ఆకర్షణ









పెన్నాలో ప్రవాహం



భారీ వర్షాల వల్ల పెన్నానది మూడు రోజుల పాటూ ఉధృతంగా ప్రవహించడంతో భూగర్భజలాలు పెరిగాయి. పెన్నానీటిని కేసీ కాల్వల ద్వారా చెరువులకు వదలడంతో తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందని అధికారులు చెబుతున్నారు. మరో ఆరు నెలల వరకు భూగర్భ నీటి మట్టం బాగుంటుందని రైతులు భావిస్తున్నారు. పంటలకు ఎంతో మేలని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- చెన్నూరు

అదిరిన వేషం



కమలాపురం పట్టణంలో వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా కళాకారుల వేషధారణ విశేషంగా ఆకట్టుకుంది. గుంతకల్లు బ్యాండ్, ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన మహంకాళి ట్రూప్ కళాకారులు వేసిన వేషధారణలు భక్తులను ఆకట్టుకున్నాయి. బృందం నాయకుడు రవికుమార్ వేసిన మహంకాళి వేషధారణ, కాళికా మాత రాక్షసులతో చేసిన యుద్ధ విన్యాసాలు అలరించాయి.

- కమలాపురం

ముగిసిన పవిత్రోత్సవం



తాళ్లపాకలో చెన్నకేశవస్వామి ఆలయంలో సోమవారం వైదిక సంప్రదాయ కార్యక్రమాలలో భాగంగా పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, పవిత్రవితరణ కార్యక్రమాలును నిర్వహించారు. పవిత్రోత్సవాలలో భాగంగా ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

- తాళ్లపాక (రాజంపేట)

తెలుగు వెలుగేదీ..?

తెలుగు అమలుకు ప్రభుత్వం కృషి చేయాలని ప్రజల విన్నపం

కావ్యాలను అందించిన భాష, కవులకు సత్కీర్తినందించిన భాష. దేశభాషలందు తెలుగు లెస్స అనిపించిన భాష. దేశ మాతకు ఆభరణంగా నిలిచిన భాష...తెలుగు. వ్యావహారిక భాషే సాహిత్యభాషగా, ప్రామాణికభాషగా ఉండాలని ఉద్యమించిన సుప్రసిద్ధ తెలుగుభాషావేత్త గిడుగు రామమూర్తి పంతులు. ఆ మహానీయుని సంస్మరణగా ఏటా ఆయన పుట్టినరోజు ఆగస్టు 29ని తెలుగునాట తెలుగుభాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా సాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం.

నేడు తెలుగు భాషా దినోత్సవం



కడప కల్చరల్ :

వైఎస్సార్ జిల్లాతో తెలుగు భాషకు ఎనలేని అనుబంధం ఉంది. తెలుగుభాష ఉనికిని చూపిన కలమల్ల, ఎర్రగుడిపాడు శాసనాలు ఇక్కడే లభించాయి. తెలుగు భాషాభివృద్ధినే శ్వాసించిన బ్రౌన్ కార్యస్థానం మన జిల్లానే.

■ సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణ దేవరాయల అష్టదిగ్గజ కవుల్లో ముగ్గురు కవులు మన జిల్లా వారే! తెలుగు సాహిత్యంలో దాదాపు అన్ని ప్రక్రియలకు ప్రదాన వేదికగా నిలిచింది మన జిల్లా. ఇలాంటి ఈ జిల్లాలో నేడు తెలుగు భాషాదీపం కొట్టుమిట్టాడుతోంది.

ఎక్కడేసిన గొంగళి అక్కడే..

ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగు భాషాభివృద్ధి పట్ల ఎన్నో సంస్కరణలు చేశారు. డాక్టర్ వైఎస్ దానికి మరింతగా మెరుగులు దిద్ది వ్యావహారిక భాష అమలుకు మెరుగులు దిద్దారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లో దాదాపు ఆంగ్లంలోనే కార్యకలాపాలు సాగుతున్నాయి. తెలుగు పేరుతో వెలిసిన ప్రస్తుత పాలక పార్టీ నిర్లక్ష్య ధోరణి భాషను క్రమంగా నిర్వీర్యం చేస్తోంది.

■ మూడున్నరేళ్లు గడిచినా అధికారభాషా సంఘం ఊసే లేదు. ఆటుపోట్లు ఎదుర్కొని అతి కష్టంపై ప్రాచీన భాష హోదా దక్కించుకుని సంవత్సరం కావస్తున్నా ఒరిగిందేమీ లేదు. మైసూరులోని తెలుగు ప్రాంతీయభాష కార్యాలయాన్ని మన రాష్ట్రానికి తెచ్చుకోలేక పోయాం. ఇంతవరకు తెలుగు అభివృద్ధికి ప్రభుత్వ కార్యచరణ లేదు.

■ ప్రస్తుతం భాష కేవలం సాహిత్యంపైనే ఆధారపడి ఉంది. సాహితీ సృజనలో భాగమైన పుస్తకాల ప్రచురణ ఖర్చు కవులు, రచయితలకు తలకుమించిన భారమవుతోంది.

జిల్లాలో..

రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లాగా మన జిల్లాలో కూడా ఆంగ్ల మాధ్యమ పాఠశాలల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీనికితోడు ప్రభుత్వమే మున్సిపల్ పాఠశాలలన్నింటినీ ఆంగ్ల మాధ్యమంలోకి మార్చాలన్న నిర్ణయం తీసుకోవడంతో తెలుగుభాష ఉనికికే ప్రమాదం ఏర్పడింది.

■ భాష అంటే ఏమిటో తెలియని ఆరేడు సంవత్సరాల బాలల మెడల్లో 'ఆంగ్లమే మాట్లాడతాం...తెలుగు మాట్లాడం...' అంటూ బోర్డులు వేసిన దయనీయ స్థితి గతంలో జిల్లాలోని పాఠశాలల్లో ఉండడం భాషాభిమానులను కలిచివేస్తోంది.

■ ఇటీవల జిల్లాకు విచ్చేసిన ప్రముఖ భాషావేత్త డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ 'ఎప్పుడూ విదేశాల భజన చేస్తున్న ఈ ప్రభుత్వం తెలుగుభాషా వ్యతిరేకి' అని వ్యాఖ్యానించడం గమనార్హం. ప్రభుత్వంపై భాషాభిమాన సంఘాలు తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తేగానీ ఆశించిన ఫలితం లభించదన్న మాట చేదు నిజం.

అభిమానం కొరవడింది..



తెలుగు వారికి తెలుగుభాష పట్ల అభిమానం కొరవడిందని చెప్పడానికి సిగ్గుగా ఉంది. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆంగ్లం వైపు బలవంతంగా నెడుతున్నారు. ప్రభుత్వం కూడా తెలుగుభాషకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది. సాక్షాత్తు భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆదివారం తెలుగుభాష అభివృద్ధికి కృషి చేసినపుడే తెలుగు వారమనిపించుకుంటామని వ్యాఖ్యానించడం గమనార్హం.

- డాక్టర్ తవ్వా వెంకటయ్య, తెలుగుభాషా పరిశోధకులు

తెలుగు పండుగను ఇలా..



వ్యావహారిక భాషోద్యమ కర్త గిడుగు రామమూర్తి పంతులు జయంతిని ఆయన చిత్రపటానికి పూలమాల వేయడంతో సరిపెట్టకూడదు. ఆయన సంస్మరణగా తెలుగు అభివృద్ధికి పలు కార్యక్రమాలను, ముఖ్యంగా పాఠశాలల్లో నిర్వహించాల్సి ఉంది. తమిళనాడుతోపాటు వారి మాతృభాషా వికాసం కోసం కన్నడ, బెంగాలి ప్రాంతాలలో పెద్ద ఎత్తున సంస్కరణలు జరుగుతున్నాయి. భాషా వికాసం కోసం నిర్మాణాత్మక విధానాలు లేకపోవడం బాధాకరం. తెలుగుభాష అభివృద్ధి మండలి ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి.

- డాక్టర్ వేంపల్లె గంగాధర్, కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కార గ్రహీత

ఇదేనా గౌరవం

● మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు భాషను రద్దు చేసిన ప్రభుత్వం

ప్రొద్దుటూరు : వినాయక చవితి పండుగ రోజున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సన్మాన సభలో నూతన ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పాలనా వ్యవహారాలన్నీ తెలుగు భాషలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారంలో ఉన్న నేతలతోపాటు సాహితీ వేత్తలంతా వెంకయ్య నాయుడు మాటలను స్వాగతించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ఇందుకు భిన్నంగా ఉన్నాయనడానికి ఇదే ఉదాహరణ. పక్క రాష్ట్రాల్లో మాతృభాషను తప్పనిసరిగా అమలు చేసేలా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి. అయితే మన రాష్ట్రంలో మాత్రం ప్రభుత్వం ఏకంగా మున్సిపల్ పాఠశాలల్లో ఈ ఏడాది నుంచి తెలుగు భాషనే కనుమరుగు చేశారు. ఇందుకు సంబంధించి ఈ ఏడాది ఆరంభంలోనే 14, 27 జీఓలను ప్రభుత్వం జారీ చేసింది.

ఆందోళన చేస్తున్న విద్యార్థులు ..

జిల్లాకు సంబంధించి కడప కార్పొరేషన్‌తోపాటు ప్రొద్దుటూరులో మున్సిపల్ పాఠశాలలు నడుస్తున్నాయి. కడప కార్పొరేషన్ పరిధిలో 43 ప్రాథమిక పాఠశాలలు, మూడు ప్రాథమికోన్నత పాఠశాలలు, 7 ఉన్నత పాఠశాలలు ఉండగా, ప్రొద్దుటూరులో 25 ప్రాథమిక పాఠశాలలు, 9 ఉన్నత పాఠశాలలు నడుస్తున్నాయి.

■ కాగా ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలల్లో తప్పనిసరిగా ఆంగ్ల భాషను చదివేలా నిబంధనలను జారీ చేశారు. గత ఏడాది ఎనిమిదో తరగతి చదివిన విద్యార్థులు ఈ ఏడాది 9వ తరగతి ఇంగ్లిషు మీడియంలో చదవడం సాధ్యమా లేదా అన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలించలేదు.

■ ప్రొద్దుటూరులోని ఎద్దుల వెంకటసుబ్బమ్మ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో మొత్తం 674 మంది విద్యార్థినులు చదువుతుండగా వీరిలో 357 మంది తమకు తెలుగు మీడియం కావాలని పాఠశాలలో చేరారు. ఇలాంటి వారికి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. చివరికి తమకు తెలుగు మీడియం కావాలి మహా ప్రభో అంటూ విద్యార్థులు రోడ్డెక్కాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది.

■ ఈనెల 3న ప్రొద్దుటూరులోని మున్సిపల్ పాఠశాలలోని విద్యార్థులు తరగతులను బహిష్కరించి తమ నిరసనను వ్యక్తం చేయగా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ఈనెల 16న మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. పైగా వచ్చే నెల 11 నుంచి త్రైమాసిక పరీక్షల నిర్వహణకు అధికారులు ప్రశ్నాపత్రాలను సరఫరా చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు ఈ అంశంపై అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

వసతులు కల్పిస్తే పతకాలు తెస్తాం..



పాఠశాలలో ఉన్న వసతులతోనే ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో, జాతీయస్థాయిలో రాణించాం. గతేడాది ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి పోటీల్లో కాంస్యపతకం సాధించా. ఇప్పటి వరకు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రెండుసార్లు పతకం సాధించాం. ప్రభుత్వం మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే మరిన్ని పతకాలు సాధిస్తాం.

- సులోచన, రెజ్లింగ్ క్రీడాకారిణి, కడప

క్రీడలకు ప్రోత్సాహం అందించాలి..



క్రీడలకు ప్రభుత్వాలు ప్రోత్సాహం అందించాలి. ఎంతసేపు పేరొచ్చిన క్రీడలనే పట్టించుకుంటున్నారు తప్పితే.. గ్రామీణ క్రీడలను పెద్దగా పట్టించుకోవడం లేదు. క్రికెట్, బ్యాడ్మింటన్ వంటి క్రీడలతో పాటు అన్ని క్రీడలకు సమప్రాధాన్యత ఇచ్చినప్పుడు క్రీడాభివృద్ధి సాధ్యమవుతుంది.

- కె. రాజేశ్వరి, సీనియర్ క్రీడాకారిణి,

మన జిల్లా అంత విస్తీర్ణం కలిగిన దేశాలు సైతం ఒలంపిక్స్‌లో సత్తాచాటుతున్నాయి. మనం మాత్రం జాతీయస్థాయిని దాటి ముందుకు వెళ్లలేని పరిస్థితి. 130 కోట్ల జనం ఉన్న మనదేశంలో గతేడాది ఒలంపిక్స్‌లో సాధించిన పతకాల సంఖ్య రెండంటే రెండే. జిల్లా జనాభాతో సమానంగా ఉండే చిన్న చిన్న దేశాలు సైతం పతకాల పంట పండిస్తుంటే.. ప్రతిభ ఉన్నా.. ప్రోత్సాహం.. సరైన శిక్షణ.. సౌకర్యాలు కరువై మన క్రీడాకారులు ముందుకు వెళ్లలేని పరిస్థితి. మనదేశ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న జాతీయ క్రీడాదినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. ఈ సందర్భంగా జిల్లాలోని క్రీడల పరిస్థితులపై ప్రత్యేక కథనం..



ఆటంకాలు..!

కడప స్పోర్ట్స్:

రాష్ట్రంలోని 13 జిల్లాలకు ఉన్న ఏకైక క్రీడా పాఠశాల వైఎస్ఆర్ క్రీడాపాఠశాల. ఈ క్రీడాపాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో పతకాలు సాధిస్తూ సత్తాచాటుతున్నారు. అయితే అక్కడితోనే నిలిచిపోతున్నారే తప్ప అంతర్జాతీయ స్థాయికి మాత్రం వెళ్లలేకపోతున్నారు. దీనికి కారణం వసతుల పరంగా మరింత మెరుగవ్వాల్సిన పరిస్థితి.

❍ రెండు సంవత్సరాలుగా క్రీడాసామగ్రి అందకపోవడం, నేటికీ క్రీడాదుస్తులు, ట్రాక్‌షూట్, షూ వంటివి అందకపోవడం వీరి సాధనపై ప్రభావం చూపుతోంది. దీంతో పాటు క్రీడాకారులకు వసతి సమస్య ప్రధానంగా పీడిస్తోంది. దీనికి తోడు అథ్లెటిక్స్ సాధన చేసేందుకు ట్రాక్ లేక ఇబ్బందులు తప్పడం లేదు. మొత్తం మీద ఫర్వావాలేదనిపిస్తున్నప్పటికీ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ కనబరిస్తే క్రీడాపాఠశాల విద్యార్థులు అద్భుతాలు సృష్టించే అవకాశం ఉంది.

డీఎస్ఏ మైదానం.. వర్షం వస్తే జలమయం..

కడప నగరంలో 1963లో దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ప్రకాశం డీఎస్ఏ స్టేడియం ఒక్కటే అన్ని క్రీడలకు దిక్కుగా మారింది. అప్పటి నుంచి నేటి వరకు మరో మైదానం ఏర్పాటుకు చర్యలు లేకపోవడంతో ఈ మైదానమే అన్నింటికీ దిక్కుగా మారింది.

❍ చిన్నపాటి వర్షం కురిసినా మైదానం ముద్దవుతుంది. ఒకటిరెండుసార్లు మినహా స్టేడియంలో కనీస మరమ్మత్తులు కూడా నిర్వహించని పరిస్థితి. దీనికి తోడు శాప్ నుంచి నిధులు రాకపోవడంతో పాటు 2010 నుంచి ప్లే అండ్ పే (ఆడు–చెల్లించు) విధానం అమలులోకి వచ్చింది. దీని ప్రకారం స్టేడియంలో క్రీడలే కాకుండా ఇతర కార్యక్రమాలు, రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు ఆస్కారం లభించింది. డీఎస్ఏ నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించి మైదానాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇలా వచ్చిన మొత్తంతోనే డీఎస్ఏ మైదానం నిర్వహణకు, క్రీడాపరికరాల సామగ్రి కొనుగోలు ఇతరత్రాత సరిపెట్టుకోవాల్సి వస్తోంది.

నిధుల కొరతతో నీరసిస్తున్న క్రీడలు..

మన జాతీయ క్రీడ హాకీ. దీని ప్రగతికి జిల్లాలో ఆశించినస్థాయిలో లేదు. జిల్లా నుంచి ఎందరో క్రీడాకారులు జాతీయస్థాయిలో సత్తాచాటినా.. ఇప్పటి వరకు నగరంలో సొంతమైదానం లేదు. 2004 నుంచి 2009 వరకు పులివెందులలో హాకీ అకాడమీ ఏర్పాటు చేసినా ప్రస్తుతం మూతపడి ఉంది. దీనిని ఆగస్టు చివరినాటికి అందుబాటులోకి తెస్తామని శాప్ వీసీ అండ్ ఎండీ బంగారు రాజు హామీ ఇచ్చినా నేటికీ అందుబాటులోకి రాలేదు.

❍ ఇక కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్, మార్షల్‌ఆర్ట్స్, ఆర్చరీ వంటి క్రీడలు సైతం దాతలు, అసోసియేషన్‌ల సహకారంతో ముందుకు సాగుతున్నాయే తప్ప ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి ప్రోత్సాహం లేకపోవడం విశేషం.

వ్యాయామవిద్య.. అమలు మిథ్య..

జిల్లాలో పలు పాఠశాలల్లో మైదానాలు కొరత వేధిస్తుండగా.. మరికొన్ని పాఠశాలల్లో క్రీడా పరికరాలు లేక విద్యార్థులు పూర్తిస్థాయిలో క్రీడల్లో రాణించలేకపోతున్నారు. ఉన్న అరకొర వసతులతోనే రాణిస్తున్నప్పటికీ వ్యాయామ ఉపాధ్యాయులను కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల క్రమశిక్షణకు, విద్యార్థులకు ప్రార్థన నిర్వహించడం వంటి పనులకే పరిమితం చేస్తుండటం గమనార్హం.

మైదానాల అభివృద్ధిలో నత్తతోనే పోటీ..

జిల్లాలో క్రీడామైదానాలను అభివృద్ధి చేసేందుకు ఉపాధి పథకం కింద పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఎటువంటి ప్రగతి లేదు. 191 మైదానాలను అభివృద్ధి చేసేందుకు గుర్తించగా ఇప్పటి వరకు 171 మైదానాలను అభివృద్ధి చేసేందుకు అంగీకరించి ఇందులో 150 మైదానాల అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఇందులో 141 మైదానాలకు పనులు ప్రారంభించమని కోరగా ప్రస్తుతం 70 మైదానాల్లో పనులు జరుగుతుండగా.. ఇప్పటి వరకు 1 మైదానం మాత్రమే పూర్తవడం విశేషం. దీంతో పాటు జిల్లాలో ఏర్పాటు చేయనున్న క్రీడా వికాస్ కేంద్రాల ప్రగతి సైతం స్థలసేకరణ దశలోనే ఉండటం గమనార్హం.